

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 122 | ఎడిటర్ : బరిగెల శివ | గురువారం 02, ఏప్రిల్ 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




# మతం ముసుగులో..
# మాఫియా !

హైదరాబాద్ జై భీమ్ డెస్క్:-

భగవంతుని నమ్మే వాళ్ళు విశ్వాసం అనే నిష్టలో ఎంతో నిబద్ధతతో ఉంటారని డాక్టర్ బరిగెల శివ పేర్కొన్నారు.దైవ భక్తులమంటూ దేశంలో బరితెగించి జరిగిస్తున్న మోసాలను, దారుణాలను, దౌర్జన్యాలను, దాడులను,అరికట్టకపోతే దేశం నిండు ప్రమాదంలో మునిగిపోక తప్పదని ప్రభుత్వాలను హెచ్చరించారు. దేశంలో దళితులు మతం మారితే కులం పోతుందని దేశవ్యాప్తంగా ప్రచారం జరుగుతున్నప్పుడు మతం మారితే కులవివక్షత పోతుంది, ఎస్సీ కులస్తులకు జాతీయ హోదాలో సమానత్వపు హక్కులతో,సమాన మానవత్వపు హక్కులు కల్పించబడతాయంటూ ఎందుకు గుర్తించలేకపోతున్నారని నిలదీశారు. షెడ్యూల్ కులాలలో కేవలం ఎస్సీలను టార్గెట్ చేసుకొని దేశ అత్యున్నత న్యాయస్థానం దాడులు చేయడం ఇది కొత్తేమి కాదని గుర్తు చేశారు ఇదే బిజెపి ప్రభుత్వంలో గతంలో ఎస్సీ ఎస్టీ చట్టాన్ని నీరుగార్చి పార్లమెంట్ తో సంబంధం లేకుండా ఎస్సీ ఎస్టీ కేసులపై వివక్షత పూరితంగా ఆంక్షలుతో కూడిన ఉత్తర్వులు విడుదల చేసినప్పుడు దేశవ్యాప్తంగా ఎస్సీలు ధర్నాకు దిగి ఏకంగా ఉత్తరాది రాష్ట్రాలు ఒక్కసారిగా ఎగిసిపడి బిజెపి ప్రభుత్వంపై ఇంచుమించు యుద్ధం ప్రకటించేంత పనిచేయడంతో బిజెపి ప్రభుత్వంతో పాటు సుప్రీంకోర్టు ఒకే దెబ్బకు దిగివచ్చి ఒకరి మీద ఒకరు నిందలు వేసుకొని వాళ్ళ చేసిన చట్టాన్ని సవరించుకొని ఎస్సీలకు ఎస్సీ ఎస్టీ కేసుల విషయంలో కట్టుదిట్టమైన రక్షణతో కూడిన మరింత వెసులుబాటును కల్పిస్తూ ఉత్తర్వులను వరించి విడుదల చేసిన సంగతులను ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఆ సమయంలో జరిగిన ధర్నాలో ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన సుమారుగా 11 మంది ఎస్సీలు మరణించారని దేశాన్ని మేల్కొల్పిన ధర్నాలో ఎంతటి నిజాయితీ ఉంటుందో ఆనాడే ఎస్సీలు చేసి

- మిగతా 2లో..

దేశాన్ని పట్టిపీడిస్తున్న కులగజ్జి రాజకీయాలు

రాజకీయాల్లో పార్టీలు మారుతున్న నాయకులకు అందరికీ ఎస్సీ కుల దృవపత్రం కేటాయించాలి

ఎస్సీ వర్గీయుల మేధస్సును తట్టుకోలేకే ఇలాంటి పరోక్షపు దాడులు

మత మాఫియా దాడుల్లో అందరి హస్తం దాగి ఉంది

దేశ రాజకీయాల్లో రాటు తేలిపోతున్న మతం మత్తు

"మతం"మానవత్వాన్ని చాటిది పోయి మనుషులను చంపుతుంది

కులాలుగా విభజిస్తూ మతాలను రుద్దుతున్నారు

రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గుతున్న న్యాయస్థానాలు

మతం బువ్వ పెట్టదు నాయకులు

సాయం చేయరు

ఎన్నికల ప్రచారాల్లో ఎక్కడ చూసినా మత రాజకీయాలే : డాక్టర్ బరిగెల శివ




డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

## మూసీ పునరుజ్జీవం..

### తెలంగాణ సబ్ కమిటీ కీలక నిర్ణయం

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

మూసీ నది పునరుజ్జీవంపై తెలంగాణ ప్రభుత్వం నియమించిన మంత్రివర్గ ఉపసంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ పనులను ప్రజాస్వామ్యబద్ధంగా చేపట్టాలని కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయించింది. ఇందుకోసం మూసీ పునరుజ్జీవంపై ప్రజల నుంచి అభిప్రాయాలు, సూచనలు స్వీకరించనున్నట్లు తెలిపింది. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కూడిన సబ్ కమిటీ, సంబంధిత అధికారులతో ఈరోజు సమావేశమైంది. మార్చి 31వ తేదీ నుంచి ఏప్రిల్ 15వ తేదీ వరకు ప్రజల నుంచి అభిప్రాయాలను తీసుకోవాలని ఈ సమావేశంలో నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ప్రజలు ఏప్రిల్ 15వ తేదీ వరకు తమ అభిప్రాయలను, సూచనలను నేరుగా musir-rdc@gmail.comకు మెయిల్ చేయవచ్చు.



## రియల్ హీరో ట్యాంక్ బండ్ శివకు ప్రభుత్వ భరోసా..

రూ.5 లక్షల సాయం..

కొడుక్కి కొలువు



2


## భారతీయ రైల్వే కీలక నిర్ణయం

టికెట్ రిఫండ్ నిబంధనల్లో మార్పులు

2

## తెలంగాణలో మీ సేవ కేంద్రాల్లో ఛార్జీల పెంపు..

నేటి నుంచి అమలు



Government of Telangana

OFFICE OF THE COMMISSIONER ESD (MeeSeva) :: ITE & C Department

MeeSeva Centre ID: ______ District: ______ Owner Name: ______ Contact No: ______

Revised User Charges for MeeSeva Services Effective from 01.04.2026 ( as per GO.Ms.No: ______, Dated: ______ ).

CATEGORY - B SERVICES :: ₹ 80/-
Some of the Top Category - B services:

| S.N | Service Name | User Charges (₹) | SLA Time |
|---|---|---|---|
| | 1.Income Certificate | 80 | 7 Working Days |
| | 2.Community Certificate | 80 | 30 Working Days |
| | 3.Residence Certificate | 80 | 7 Working Days |
| | 4.Application for New Food Security Card | 80 | Not Fixed by Dept |
| | 5.Corrections in Food Security Card | 80 | Not Fixed by Dept |
| | 6.OBC Certificate | 80 | 30 Working Days |
| | 7.Late Registration of Birth/Death | 80 | 60 Working Days |
| | 8.Electricity New Connection | 80 | Not Fixed by Dept |
| | 9.Family Membership Certificate | 80 | 30 Working Days |
| 10 | EWS Certificate | 80 | 7 Working Days |
| 11 | 1.Creamy / Non-Creamy Layer Application | 80 | 30 Working Days |
| 12 | 2.Econonically Weaker Sections (EWS) | 80 | 7 Working Days |
| 13 | 3.Creamy - Non Creamy Layer Application | 80 | 7 Working Days |
| 14 | Bhu Bharati eKYC Service | 80 | Instant |
| [illegible] | [illegible]ficate | 80 | 7 Working Days |

CATEGORY - A SERVICES :: ₹ 62/-
Some of the Top Category - A services:

| S.N | Service Name | User Charges (₹) | SLA Time |
|---|---|---|---|
| | 1.Re-Issuance of Certificates | 62 | Instant |
| | 2.Encumbrance Certificate (EC) | 62 | 1 Working Day |
| | 3.Birth Certificate print | 62 | Instant |

TOP BILL PAYMENT SERVICES

| S.N | Service Name | User Charges (₹) | SLA Time |
|---|---|---|---|
| | 1.ePass Biometric Authentication | 35 | Instant |
| | 2.Farmer Registration Telangana | 18 | Instant |
| | 3.Court Case Intimation eKYC | 62 | Instant |
| | 4.Quarterly Tax Payment | 62 | Instant |
| | 5.RTA DL FEE PAYMENT | 62 | Instant |
| | 6.LLR SLOT BOOKING | 62 | Instant |
| | TGSPDCL/TGNPDCL Bill Payments: Upto 200 / 201 - 1000 / 1001 - 2500 / above - 2500 | ₹4 / ₹9 / ₹18 / ₹44 | Instant |

Rs.2.50 per page of scanning / printing after first 4 pages

To report overcharging, call: 1100 / 1800 425 1110 | meesevasupport@telangana.gov.in

7




## సుప్రీం తీర్పు స్ఫూర్తిని కోల్పోయింది

దళిత క్రైస్తవులను టార్గెట్ చేయడమే లక్ష్యమా

నిష్పక్షపాతంగా జీవించే క్రైస్తవులపై ప్రభుత్వాలు దాడులు చేయిస్తున్నాయి

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా ప్రార్ధనల్లో పాల్గొంటారు

క్రైస్తవులను నిర్మూలించాలనుకోవడం అసాధ్యమైనది

క్రైస్తవులు ప్రత్యక్ష, పరోక్ష దాడులను ఎదుర్కోగల సమర్ధులు

మతాన్ని ప్రేరేపిస్తూ క్రైస్తవులను చిత్రవధ చేస్తున్నారు

మతం పేరిట రక్తంకారేలా దాడులు చేయడం ఎక్కడి సంస్కృతి

సుప్రీంకోర్టు తీర్పులో ప్రభుత్వ ఏకపక్ష నిర్ణయం దాగుంది

దళిత క్రైస్తవుల ఎస్సీ హోదా అంశంపై పునఃపరిశీలన కోరుతూ ం

క్రైస్తవ హక్కుల రక్షణ సమితి

క్రైస్తవ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు డాక్టర్ జన్ను యిర్మియా

7

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# మతం "ముసుగులో" మాఫియా

మొదటి పేజీ తరువాయి

నిరూపించారని గుర్తు చేశారు.ప్రస్తుతం మతాన్ని అడ్డం పెట్టుకొని మాఫియాలను సృష్టిస్తుంది రాజకీయ నాయకులా మత ఉన్మాదులా అగ్రవర్ణాలా అవకాశవాదులా ఇలా చెప్పుకుంటూ పోతే అందరూ ఏకమై కేవలం ఎస్సీ కులస్తులపై అణచివేత కక్ష సాధింపులకు పాల్పడాలని దురుద్దేశంతో ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను అడ్డం పెట్టుకొని దేశ అత్యున్నత న్యాయస్థానాన్ని రాజకీయ ప్రలోభాలకు గురి చేశారని తీవ్రంగా విమర్శించారు.బీహార్ రాష్ట్రంలోని నలంద ప్రాంతంలో ఒక మహిళపై దారుణమైన ముకుమ్మడి దాడికి ఒడిగట్టిన కొంతమంది మత ఉన్మాదుల దాష్టికంలో అత్యాచారానికి గురై నడిరోడ్డుపై అవమానపు ఊరేగింపు చేయబడి నమహిళకు అంతటి అవమానకరమైన దాడిని చేసిన వ్యక్తులను ఆ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడం దేశం పట్ల మహిళల పట్ల ప్రభుత్వాలకు ఎంతటి గౌరవం ఉందో తెలిసిపోతుందన్నారు.మణిపూర్ లాంటి ఘటనలు బీహార్, గుజరాత్,మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, చత్తీస్గడ్,తెలంగాణ,ఉత్తర ప్రదేశ్,అస్సాం,తో పాటు ఇతర రాష్ట్రాలలో పెరిగిపోతూ బహిరంగంగానే కనిపిస్తున్నప్పటికిని ప్రభుత్వాలు పట్టింపు లేకుండా వ్యవహరిస్తుండడం ప్రభుత్వాల అసమర్థతతోపాటు న్యాయస్థానాల మందలింపు లేకనే ఇలాంటి ఘోరమైన సంఘటనలు పెరిగిపోతున్నాయన్నారు.మతం ముసుగులో రాజకీయాలు చేసే ప్రభుత్వాన్ని మతాలను తయారు చేస్తూ మతాల మత్తులో మానవ మృగాలైన మాఫియాను తయారు చేస్తూ మహిళలను ప్రజలను చావబాదేస్తూ రాజకీయ ఎన్నికల్లో భాగంగా అదే ప్రజలను ఓట్లు వేయమని అడుక్కోవడం ఎంతటి భయంకరమో మానవత్వం కలిగిన అగ్రవర్ణాలు గుర్తించాలన్నారు.ఆనాడు ఎస్సీ ఎస్టీ చట్టాన్ని నీరుగార్చే విధంగా ఎస్సీల ప్రాణాలను బలికొన్న కేంద్ర ప్రభుత్వం, అత్యున్నత న్యాయస్థానం నేడు అదే దళితులైన ఎస్సీలపై కులవివక్షత అనే ముద్ర వేసి మత మార్పిడి అనే తప్పుడు సంకేతాలను కేవలం ఎస్సీ కులస్తులకే రుద్దుతూ, కట్టబెడుతూ,మతమార్పిడి ముసుగులో కులం రద్దు చేయబడుతుందంటూ బహిరంగంగా హెచ్చరించడం దానిని ఆసరాగా తీసుకున్న ప్రభుత్వాలు ధనికులు అగ్రవర్ణాలు దేశవ్యాప్తంగా మీడియాలలో టీవీలలో పత్రికలలో సోషల్ మీడియాలో వికృతంగా ప్రచారాలు చేయడం చూస్తుంటే ఎస్సీల పేరు వింటేనే ప్రభుత్వాలకు వణుకు పుడుతుంది అనేది స్పష్టంగా అర్థమవుతుందన్నారు.మతాన్ని తయారుచేసిన రాజకీయ నాయకులు దీనికి బాధ్యత వహించాల్సి ఉంటుండగా అదే రాజకీయ నాయకులు అధికార హోదాలో కావలసినంత భద్రత బలగాలను ఏర్పాటు చేసుకొని అన్ని వర్గాలను శాసిస్తున్నారని తీవ్రంగా మందలించారు.ఇంచుమించు ఎనిమిది పదుల వయసుకు చేరిన రాజకీయ నాయకులు వయస్సు పై పడటంతో మతిభ్రమించి దేశాన్ని నాశనం పాలు చేస్తున్నారని దాన్ని గమనించాల్సిన యువత మతం రంగులను పులుముకొని మతం దుస్తులను వేసుకొని అదే మతం మత్తులో మాఫియాగా తయారై సభ్య సమాజాన్ని సర్వనాశనం పాలు చేస్తున్నారని తీవ్రంగా హెచ్చరించారు.ప్రస్తుతం దేశంలో యువత ఉద్యోగాలు లేకపోయినా పర్వాలేదు గానీ డ్రగ్స్ కావాలనే స్థితికి మరిగారని, అన్నం లేకపోయినా పర్లేదు మద్యం కావాలనే స్థితికి దిగజారిపోయారని దీన్నంతటినీ నడిపిస్తున్న రాజకీయ నాయకులు పదవుల మీద పదవులు అనుభవిస్తూ పై స్థాయిలోకి ఎదుగుతుండగా వాళ్ల జెండాలు పట్టి లక్షలాదిమందిగా పోగౌవుతున్న యువత మాత్రం మతం మాఫియాగా, మత్తు పదార్థాల మాఫియాగా తయారవుతూ దేశ భవిష్యత్తును రాక్షస సామ్రాజ్యానికి కట్టబెడుతున్నట్టుగా వికృతమైన చేష్టలతో కూడిన ఘోరమైన,నేరమైన, క్రూరమైన, పనులు చేస్తున్నారని వాటన్నిటికీ వత్తాసు పలుకుతున్న ప్రభుత్వాలు మత్తు మాఫియా ముసుగులో చెరపట్టబడుతున్న మహిళలను రక్షించాల్సింది పోయి అన్ని రాష్ట్రాల్లో సోషల్ మీడియాలో షేర్ చేయించే స్థాయికి దిగజార్చుతున్నారంటే రాజకీయ నాయకుల బతుకులు ఎంతగా బలిపెక్కిపోయాయో ఈ సందర్భంగా గుర్తు చేశారు.ప్రతి వ్యక్తి ఇంట్లో మహిళలు ఉంటారని వారిని గౌరవించలేని సన్నాసులు అంతా దేశం భద్రత అంటూ మాట్లాడుతుండడం బ్రతికున్న మనుషులను చంపిన వాళ్లతో సమానమన్నారు.మతం పోవాలన్న కులం రద్దు కావాలన్నా చట్టసభలు సజావుగా సాగుతూ చట్టసభల్లో ఏర్పాటు చేయబడుతున్న చట్టాలు దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు సమూలంగా,సమానంగా, అంగీకారంగా ఉండాలని గుర్తుకు చేశారు.భారతదేశం మెరుగుపడడం ఏమోగాని దేశ భద్రత ముసుగులో మహిళలు బలైపోతుండడం పూర్తిగా నిర్మూలించబడాలని అలాంటి చట్టాలను అమలు చేయడంలో ప్రభుత్వాలు ఏనాడో విఫలమైనాయని కనీసానికి న్యాయస్థానాలైనా ఆ దిశగా అడుగులు వేస్తూ కొత్త రకమైన చట్టాలను రూపొందించి మహిళలకు రక్షణగా మహిళలకు భద్రతగా మహిళలకు ఆదర్శంగా మహిళలకు ప్రాణ రక్షణగా నిలుస్తాయేమోనని ఆశిస్తున్న సందర్భంలో న్యాయస్థానాలు కూడా మతం రంగును పూసుకొని మతం రంగును అలుముకొని దేశంలో అత్యుత్తమమైన భద్రత రంగాన్ని అమలుపరచాల్సిన న్యాయస్థానాలు ప్రభుత్వాలను మెప్పించడం కోసం రాజకీయ నాయకులను మెప్పించడం కోసం ప్రజాప్రతినిధులను మెప్పించడం కోసం మతం మత్తులో మాఫియా కొనసాగిస్తున్న ఆకృత్యాలు అన్నిటిని బలపరుస్తున్నట్టుగా ఇలాంటి నిర్ణయాలు వెలుగు చూస్తుండడం గమనిస్తుంటే న్యాయస్థానం ప్రజల్ని రక్షిస్తుందా శిక్షిస్తుందా రాజకీయ ముసుగులో భక్షిస్తుందా తెలియకుండా పోతుందన్నారు.ఒకప్పుడు న్యాయస్థానం అంటే ప్రభుత్వాలకు వణుకు పుట్టేదని న్యాయస్థానాలపై ప్రజలకు ఎంతో గౌరవం ఉండేదని గుర్తు చేశారు. దేశంలో రాజకీయంగా మారుతున్న స్వార్థపూరిత పరిణామాల వల్ల న్యాయస్థానాలలో కూడా ప్రజలను అణిచివేయాలనే రాజకీయ స్వార్థం బలపడుతునట్లుగా ఉందని దానివల్ల ప్రజల జీవన విధానం,ప్రజల ఆర్థిక స్థితిగతుల విధానం ఎస్సీ కులస్తుల హక్కులకు పూర్తిస్థాయిలో భంగం కలుగుతుందని గుర్తు చేశారు.ఇప్పటివరకు దేశంలో ఏ కులంపై న్యాయస్థానం ఉత్తర్వులను మంజూరు చేసింది లేదని గత సంవత్సరం ఫిబ్రవరి మాసంలో మద్రాస్ కోర్టు ఇచ్చిన తీర్పు సుప్రీంకోర్టు మరిచిపోయిందని మతపరమైన స్వేచ్ఛను హరించి వేయాలనుకునే ముందు దేశ సమగ్రత దేశ భద్రత సుప్రీం పరిధిలో ఉంటాయన్న సంగతిని గుర్తించాల్సి ఉండేదన్నారు.దేశంలో ప్రధాన రాజకీయ నాయకులందరూ సనాతనిస్టులమంటూ రాజకీయాలను మార్చినంత సులువుగా,రాజకీయ పార్టీలను మార్చినంత సులువుగా, రాజకీయాలను ప్రభావితం చేసినంత సులువుగా పసుపు రంగు దుస్తులను ధరించి ప్రచారాలు చేస్తున్నారని కేవలం అలాంటి మూర్ఖపు స్వభావం కలిగిన రాజకీయ నాయకుల వల్లే దేశం ఇలా తగలెడుతుందని గుర్తు చేశారు.రాజకీయ నాయకుడు వానికి కలిగిన దుర్బుద్ధి ఆలోచనలను ప్రజలపై రుద్దడం కోసం న్యాయస్థానాలను పాలుగా వాడుకోవడం అనేది మొదటిసారిగా చూడాల్సి వస్తున్నందుకు భారతదేశం పొరులంగా మథన పడుతున్నామన్నారు.ఇప్పటికే రాయపూర్ లో మొదలైన క్రైస్తవ హక్కుల రక్షణ ర్యాలీ రక్షణ పోరాట ధర్నాలు రాష్ట్రవ్యాప్తంగా వ్యాపించబోతున్నాయని కేవలం రాష్ట్రంలోనే కాకుండా ప్రపంచ దేశాలు భారత దేశ అత్యున్నత న్యాయస్థానం రాజకీయాలకు తొలొగ్గి ఇచ్చిన తీర్పుపై సుదీర్ఘమైన ఆలోచనలో ఉన్నారని ఇలాంటి నిర్ణయాలను వెనక్కి తీసుకోకపోతే భారత దేశంలో జరుగుతున్న మతాల అల్లర్లపై ఇతర దేశాలు చొరవ తీసుకోవాల్సి వస్తుందని ఇప్పటికే భారతదేశం పరువును ప్రపంచ దేశాల్లో హీనాతి హీనంగా చూస్తున్నారని తెలిపారు.పాస్టర్లు క్రైస్తాత్వాన్ని ప్రచారం చేస్తే నేరమని భావిస్తున్న న్యాయస్థానాలు రాజకీయ నాయకులు ఎన్నికల ప్రచారాల్లో మైకులు పట్టుకొని నేరుగా మత ప్రచారాలు చేస్తున్నప్పుడు వాటిని నేరాలుగా పరిగణిస్తూ భారత ఎన్నికల నియమావళికి విరుద్ధమైన ప్రకటనలను, ఉద్వేగ భరితమైన ప్రచారాలను,ఉద్దేశపూర్వకంగా చేయబడుతున్న మత ప్రసంగాలను పరిగణలోనికి తీసుకుంటూ అలాంటి ప్రచారాలకు చేస్తున్నందున అలాంటి రాజకీయ నాయకులు అందర్నీ నేరస్తులుగా మతప్రచారకులుగా మతవిద్వేషకులుగా ప్రజల మధ్య రాగద్వేషాలను రెచ్చగొడుతున్న,ప్రజల మధ్య చిచ్చులు పెడుతున్న అసంఘిక శక్తులుగా ఎందుకు పరిగణించకూడదో భారతదేశ ఎన్నికల సంఘంతో పాటు,భారత దేశ అత్యున్నత న్యాయస్థానం దేశ ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు.ఒక వర్గాన్ని ఒక మతాన్ని ఒక జాతిని సంతృప్తి పరచడం కోసం అత్యున్నత న్యాయస్థానం పనిచేయగలదంటే అది దేశ రక్షణకు పూర్తి విరుద్ధమైన సంగతిని దేశంలోని న్యాయవాదులందరూ పసిగట్టాలన్నారు.ఇప్పటికే దేశం రక్షణలేమిలో ఉందని దేశ ప్రజలకు భద్రత లేకుండా కొట్టుమిట్టాడుతున్నారని ఇలాంటి సందర్భంలో ఎస్సీ జాతిని అగౌరవపరిచే ఆర్డర్లు మంజూరు చేయడం ఎంతవరకు భావ్యమో తీర్పునిచ్చిన అత్యున్నత న్యాయస్థాన న్యాయమూర్తి గుర్తించాలన్నారు.

## అడ్డగట్ట మన్విత్ మృతి పట్ల సానుభూతి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే నాగరాజు

**వెంకట్రావుపల్లెలో కుటుంబ సభ్యులకు పరామర్శ**
**ధైర్యం చెప్పిన ప్రజాప్రతినిధులు**



**ఏప్రిల్ 01, జైభీమ్ ప్రతినిధి (వరంగల్/వర్ధన్నపేట)**

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల పరిధిలోని వెంకట్రావుపల్లె గ్రామానికి చెందిన అడ్డగట్ట అశోక్ కుమారుడు మన్విత్ (6) ప్రమాదవశాత్తు ట్రాక్టర్ క్రింద పడి మృతి చెందిన ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. చిన్నారి ఆకస్మిక మృతితో గ్రామంలో దుఃఖ వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు, వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్ కలిసి మన్విత్ నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. చిన్నారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఈ పరామర్శ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుల్ల పావని-యకాంతం, ఉప సర్పంచ్ మహేందర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు వలి భాష, వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి, ఐనవోలు ఆలయ ఛైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, కౌన్సిలర్ బెజ్జం పాపారావు, తిరుపెల్లి వాణి-కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ నాయకులు ఎద్దు సత్యనారాయణ, పోశాల వెంకన్న, రాజేష్ కన్నా, యాదగిరి, రాములు, కర్ర హరీష్ రెడ్డి, జన్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి, పత్రి భాను ప్రసాద్, కత్తి సుధీర్ గౌడ్, సతీష్, చిరంజీవి, ప్రశాంత్, గంగరాజు, చేరాలు తదితరులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని కుటుంబానికి తమ సానుభూతిని తెలిపారు. చిన్నారి మన్విత్ మృతి గ్రామ ప్రజలను కలచివేసిన ఈ ఘటనపై బాధిత కుటుంబానికి ప్రభుత్వ పరంగా సహాయం అందించాలని స్థానికులు కోరుతున్నారు.

## భారతీయ రైల్వే కీలక నిర్ణయం..

**టికెట్ రిఫండ్ నిబంధనల్లో మార్పులు**




**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

భారతీయ రైల్వే ప్రయాణికులకు ఇది ముఖ్య గమనిక. రైలు టికెట్ల రద్దు, రిఫండ్ విధానంలో కీలకమైన మార్పులు నేటి (ఏప్రిల్ 1) నుంచి అమల్లోకి వచ్చాయి. కొత్త నిబంధనల ప్రకారం, రైలు బయలుదేరడానికి 8 గంటలలోపు కన్ఫర్మ్ టికెట్‌ను రద్దు చేసుకుంటే ప్రయాణికులకు ఎలాంటి రిఫండ్ లభించదు. గతంలో ఈ గడువు 4 గంటలుగా ఉండేది. ప్రయాణానికి 8 గంటల నుంచి 24 గంటల మధ్యలో టికెట్‌ను రద్దు చేస్తే టికెట్ ధరలో 50 శాతం మాత్రమే తిరిగి వస్తుంది. అదేవిధంగా, 24 గంటల నుంచి 72 గంటల ముందు రద్దు చేసుకుంటే 25 శాతం కోత విధించి, 75 శాతం మొత్తాన్ని రిఫండ్ చేస్తారు. ఒకవేళ ప్రయాణానికి 72 గంటల కంటే ముందే టికెట్‌ను రద్దు చేస్తే కేవలం సాధారణ రద్దు ఛార్జీలు మాత్రమే వర్తిస్తాయి. టికెట్ ఏజెంట్లు, దళారులు పెద్ద సంఖ్యలో టికెట్లను బ్లాక్ చేసి, చివరి నిమిషంలో రద్దుచేయడాన్ని అరికట్టేందుకే ఈ కొత్త విధానాన్ని తీసుకొచ్చినట్లు రైల్వే శాఖ తెలిపింది. దీనివల్ల నిజమైన ప్రయాణికులకు చివరి నిమిషంలో కూడా బెర్తులు అందుబాటులోకి వస్తాయని అధికారులు భావిస్తున్నారు. ఈ కొత్త నిబంధనలు ఏప్రిల్ 1 నుంచి 15 వరకు దేశవ్యాప్తంగా దశలవారీగా అమలు కానున్నాయి. ప్రయాణికులు ఈ మార్పులను గమనించి, తమ ప్రయాణాలను ప్లాన్ చేసుకోవాలని రైల్వే అధికారులు సూచిస్తున్నారు.

## కరీంనగర్ జిల్లా హత్య కేసులో 15 మందికి జీవిత ఖైదు

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**



ఒక వ్యక్తి హత్య కేసులో 15 మంది నిందితులకు జీవిత ఖైదు విధిస్తూ తెలంగాణ రాష్ట్రంలోని కరీంనగర్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి శివకుమార్ తీర్పు వెలువరించారు. మరో నిందితుడు మైనర్ కావడంతో అతడిపై బాలనేరస్థుల న్యాయస్థానంలో విచారణకు అనుమతించింది. చేపలు పట్టే విషయంలో ఏడేళ్ల క్రితం జరిగిన ఘర్షణ హత్యకు దారితీసింది. కరీంనగర్ రూరల్ మండలంలోని చామనపల్లి గ్రామానికి చెందిన బొజ్జ తిరుపతి గ్రామ మత్స్యకార సంఘం అధ్యక్షుడిగా ఉన్న సమయంలో చెరువుల వివాదంలో ప్రత్యర్థి వర్గానికి చెందిన వ్యక్తులు అతడిని హత్య చేశారు. రాళ్లతో దాడి చేసి, కండువాను మెడకు బిగించి హతమార్చారు. ఈ ఘటన 2019 ఏప్రిల్ 19న జరిగింది. ఈ కేసుపై విచారణ జరిపిన న్యాయస్థానం 15 మంది నిందితులకు జీవితఖైదుతో పాటు రూ.1,500 చొప్పున జరిమానా విధించింది.

## రియల్ హీరో ట్యాంక్ బండ్ శివకు ప్రభుత్వ భరోసా..

**రూ.5 లక్షల సాయం.. కొడుక్కి కొలువు**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

హుస్సేన్ సాగర్‌లో ప్రమాదవశాత్తు పడిన వందలాది మంది ప్రాణాలను కాపాడి 'రియల్ హీరో'గా, 'ట్యాంక్ బండ్ శివ'గా పేరుగాంచిన ఆపద్బాంధవుడికి తెలంగాణ ప్రభుత్వం అండగా నిలిచింది. ఉపాధి లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న శివ కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి వారికి భరోసా కల్పించారు. శివ కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం ప్రకటించడంతో పాటు ఆయన కుమారుడికి హోంగార్డు ఉద్యోగం, డబుల్ బెడ్రూం ఇల్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. వివిధ కారణాలతో హుస్సేన్ సాగర్‌లో దూకిన వారిని కాపాడి ట్యాంక్ బండ్ శివగా గుర్తింపు పొందినప్పటికీ, కుటుంబ పోషణకు ఆయన తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి వచ్చింది. దీంతో స్పందించిన ముఖ్యమంత్రి, మంగళవారం శివ కుటుంబాన్ని తన వద్దకు పిలిపించుకుని మాట్లాడారు. వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శివ కుమారుడు వేణుమాధవ్‌కు హోంగార్డు ఉద్యోగం కల్పిస్తూ నియామక పత్రాన్ని స్వయంగా అందజేశారు. ప్రభుత్వం అందించిన రూ.5 లక్షల ఆర్థిక సాయాన్ని వారికి అందించారు. ఈ భేటీ సందర్భంగా తనకు శాశ్వత ఉపాధి కల్పించేందుకు ట్యాంక్ బండ్ వద్ద ఒక స్విమ్మింగ్ పూల్ నిర్మించి ఇవ్వాలని శివ ముఖ్యమంత్రిని కోరారు. దీనికి సీఎం సానుకూలంగా స్పందించారు. ఈతలో శివ మరికొంతమంది యువతకు శిక్షణ ఇచ్చేందుకు ఇది ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. వెంటనే ఈ దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అంతేగాక శివ కుటుంబానికి సొంత ఇల్లు లేదని తెలుసుకుని, వారికి డబుల్ బెడ్రూం ఇల్లు కేటాయించాలని కూడా ఆదేశాలు జారీ చేశారు. తమ సమస్యలపై తక్షణమే స్పందించి అండగా నిలిచిన ముఖ్యమంత్రికి ట్యాంక్ బండ్ శివ, ఆయన కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం అందించిన ఈ చేయూత తమకు ఎంతో ధైర్యాన్ని ఇచ్చిందని, సీఎం చేతుల మీదుగా సాయం అందుకోవడం చాలా ఆనందంగా ఉందని వారు పేర్కొన్నారు.



## సాగర్ హైవేపై ఉద్రిక్తత..

**ఎల్పీజీ కోసం ఆటోవాలాల ఆందోళన**



**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

హైదరాబాద్ నగరంలో ఆటో ఎల్పీజీ గ్యాస్ కొరత తీవ్ర రూపం దాల్చింది. గ్యాస్ కోసం గంటల తరబడి ఎదురుచూసి విసిగిపోయిన ఆటో డ్రైవర్లు రోడ్డెక్కి ఆందోళనలు చేపట్టారు. సాగర్ రింగ్ రోడ్డు, ఎల్బీ నగర్, బహదూర్‌పురా, రాజేంద్రనగర్ వంటి పలు ప్రాంతాల్లో రాస్తారోకోలు, ధర్నాలతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. గత రెండు వారాలుగా ఈ సమస్య కొనసాగుతుండటంతో తమ జీవనోపాధి దెబ్బతింటోందని ఆటో డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెట్రోల్ బంకుల వద్ద కిలోమీటర్ల మేర బారులు తీరి, రాత్రంతా వేచి ఉన్నా గ్యాస్ దొరకడం లేదని వాపోతున్నారు. నిరసనలో భాగంగా కొందరు డ్రైవర్లు రాజేంద్రనగర్‌లో సెల్ టవర్ ఎక్కి ఆందోళన చేయగా, బహదూర్‌పురాలో రోడ్డుపై బైఠాయించి నిరసనకు దిగారు. దీంతో ప్రధాన రహదారులపై వాహనాల రాకపోకలు స్తంభించిపోయాయి. రాష్ట్రంలో రోజుకు 55 మెట్రిక్ టన్నుల ఆటో ఎల్పీజీ కొరత ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది. పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితుల కారణంగా విదేశాల నుంచి గ్యాస్ దిగుమతులు ఆలస్యం కావడమే ఇందుకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. ఈ విషయంపై పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష నిర్వహించి, సరఫరాను పెంచాలని చమురు సంస్థలను ఆదేశించారు. ఆందోళనల నేపథ్యంలో పలుచోట్ల పోలీసులు రంగ ప్రవేశం చేసి, ట్రాఫిక్‌ను పునరుద్ధరించే ప్రయత్నం చేశారు. నిరసన చేస్తున్న డ్రైవర్లను అదుపులోకి తీసుకున్నారు. అయితే, గ్యాస్ కొరత సమస్య పరిష్కారం కాకపోవడంతో తమ ఆందోళనలు కొనసాగిస్తామని ఆటో డ్రైవర్ల సంఘాలు చెబుతున్నాయి.

# మడిపల్లిలో బాల్య వివాహాలు, మానవ అక్రమ రవాణాపై విస్తృత అవగాహన సదస్సు







**హసన్‌పర్తి, 01 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

హన్మకొండ జిల్లా హసన్‌పర్తి మండలంలోని మడిపల్లి గ్రామంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, గ్రామ పంచాయతీ కార్యాలయంలో బాల్య వివాహాలు, మానవ అక్రమ రవాణాపై విస్తృత అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బుర్ర రంజిత్ గౌడ్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఎఫ్‌ఎమ్‌ఎమ్ సాంఘిక సేవ సమితి మండల కోఆర్డినేటర్ ఈసంపల్లి సుదర్శన్ ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరసయ్య అధ్యక్షతన సదస్సు కొనసాగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఎం. సుధాకర్ మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా ప్రమాదాలపై విద్యార్థులకు వివరించారు. ప్రపంచవ్యాప్తంగా మానవ అవయవాల అక్రమ వ్యాపారం పెరుగుతోందని, అపరిచితుల మాటలకు లోనుకాకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉద్యోగాల పేరుతో, ప్రలోభాలతో మోసగించే ముఠాల పట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. మత్తు పదార్థాలు కలిపిన ఆహార పదార్థాల ద్వారా మభ్యపెట్టి అక్రమ రవాణాకు గురిచేసే సంఘటనలు పెరుగుతున్నాయని తెలిపారు. ఈసంపల్లి సుదర్శన్ మాట్లాడుతూ బాల్య వివాహాలపై చట్టపరమైన నిబంధనలను వివరించారు. 18 సంవత్సరాలు నిండని అమ్మాయికి, 21 సంవత్సరాలు నిండని అబ్బాయికి వివాహం జరిపితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటారని తెలిపారు. మడిపల్లిని ఆదర్శ గ్రామంగా, సమస్యలేని గ్రామంగా తీర్చిదిద్దేందుకు గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. గ్రామ సర్పంచ్ బుర్ర రంజిత్ కుమార్ మాట్లాడుతూ మడిపల్లి గ్రామాన్ని బాల్య వివాహాలు లేని గ్రామంగా, సురక్షిత గ్రామంగా తీర్చిదిద్దడం అందరి బాధ్యత అని అన్నారు. గ్రామంలో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహించి ప్రజల్లో చైతన్యం పెంచుతామని తెలిపారు. యువత, తల్లిదండ్రులు కలిసి పిల్లల భవిష్యత్తును కాపాడాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరసయ్య మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సామాజిక సమస్యలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. బాల్య వివాహాలు, మానవ అక్రమ రవాణా వంటి సమస్యలను గుర్తించి వెంటనే పెద్దలకు లేదా అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. పాఠశాలలో ఇలాంటి అవగాహన కార్యక్రమాలను మరింతగా నిర్వహిస్తామని తెలిపారు. పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలో చట్టాలకు విరుద్ధంగా జరిగే బాల్య వివాహాలను అడ్డుకోవడంలో పంచాయతీ పూర్తి సహకారం అందిస్తుందని అన్నారు. గ్రామస్థులు అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ పథకాలు, రక్షణ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో 100, 112, 1098, 1930, 181 వంటి టోల్ ఫ్రీ నంబర్లను వినియోగించాలని అధికారులు సూచించారు. పిల్లలు మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనరేట్ అధికారులు, పంచాయతీ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఉపాధ్యాయులు, కానిస్టేబుల్ శ్రీనివాస్, ఉపాధ్యాయురాలు శ్రీదేవి తదితరులు, అలాగే పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యుత్ పనుల్లో భద్రతా పరికరాలు తప్పనిసరి

**సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఆదేశాలు**

**ములుగు, 01 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

క్షేత్రస్థాయిలో విద్యుత్ పనులు నిర్వహించే ప్రతి ఉద్యోగి తప్పనిసరిగా భద్రతా పరికరాలు ధరించి పనిచేయాలని ములుగు సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఆనందం స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా హెల్మెట్, హ్యాండ్ గ్లౌజ్, ఎర్త్ రాడ్ వంటి భద్రతా పరికరాలు లేకుండా ఎట్టి పరిస్థితుల్లోనూ పనులు చేయరాదని ఆయన తెలిపారు. ఇప్పటికే పలుమార్లు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసినప్పటికీ, కొన్ని చోట్ల భద్రతా పరికరాలు ఉపయోగించకుండా పనిచేయడం వల్ల ప్రమాదాలు చోటుచేసుకుని, విలువైన ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు బాధాకరమని పేర్కొన్నారు. ఇకపై భద్రతా నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. “ప్రాణం అమూల్యమైనది. ఉద్యోగుల భద్రత మా అగ్రప్రాధాన్యత” అని ఎస్.ఈ. స్పష్టం చేశారు. పలు మార్లు విద్యుత్ ప్రమాదాలపై సిబ్బందికి అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగిందని , ప్రమాదాలు జరగకుండా సిబ్బందికి భద్రత సూత్రాలు పాటించాలని ఆదేశించడం జరిగిందన్నారు. ఉద్యోగుల భద్రతను దృష్టిలో ఉంచుకుని పలు కార్యక్రమాలు చేపట్టామని, అందులో భాగంగా ఎల్సీ (ఎల్సీ) యాప్‌ను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈ యాప్ ద్వారా లైన్ క్లియరెన్స్ (ఎల్సీ) ప్రక్రియను సులభతరం చేసి, తప్పిదాలను నివారించవచ్చని వివరించారు. ఎల్సీ యాప్‌లో సంబంధిత ఫీడర్‌పై ఏఈకి రిక్వెస్ట్ ఇవ్వడం, ఆ ఆధారంగా సబ్‌స్టేషన్ ఆపరేటర్‌కు సమాచారం చేరడం జరుగుతుందని చెప్పారు. లైన్ మెన్ అవసరమైన జాగ్రత్తలు, పని వివరాలు యాప్‌లో నమోదు చేయాలని, పని పూర్తయ్యాక అదే యాప్‌లో రిటర్న్ ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. ఈ విధానం పూర్తిగా సురక్షితమైనదిగా, ప్రమాదాల నివారణకు అత్యంత ఉపయోగకరమైనదిగా పేర్కొన్నారు. జీరో విద్యుత్ ప్రమాదాల లక్ష్యంగా సర్కిల్‌లోని డి.ఈ (టెక్నికల్) అధికారులను సేఫ్టీ అధికారులుగా నియమించామని తెలిపారు. ప్రతి రోజు ఉదయం అన్ని సెక్షన్ కార్యాలయాల్లో “పెప్ టాక్” నిర్వహిస్తూ, ఉద్యోగులకు విద్యుత్ భద్రతపై అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ప్రతి ఉద్యోగి జీవితం ఎంతో విలువైనదని, భద్రతే మా అగ్రప్రాధాన్యత అని ఎస్.ఈ. మరోసారి స్పష్టం చేశారు.




# డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ భారతదేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ మహనీయుల జయంతి

## ఉత్సవాల కమిటీ తక్షణమే ఏర్పాటు చేయాలి ములుగు జిల్లాలో బుర్రి సతీష్ మాదిగ ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి డిమాండ్

**ములుగు ఏప్రిల్ 01: జై భీమ్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం నిర్వహించు మహనీయులు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్, భారతదేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాల కమిటీ ఏర్పాటు చేసి ఘనంగా ఉత్సవాలు నిర్వహించాలి బుర్రి సతీష్ మాదిగ తమదైన సరియైన స్పష్టం చేయడం జరిగింది. ములుగు జిల్లా జిల్లా కలెక్టర్ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారికి ములుగు జిల్లాలో ఉండబడిన అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాల కోసం పనిచేస్తున్న దళిత సంఘాలకు ప్రజాసంఘాలకు ప్రజల కోసం నిత్యం శ్రమిస్తున్న దళిత విద్యార్థి మహిళా సంఘాలకు తక్షణమే పిలిపించి గౌరవ కలెక్టర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించి ఉత్సవాల కమిటీ ఎన్నుకోవాలి బుర్రి సతీష్ మాదిగ డిమాండ్ చేయడం జరిగింది. బాబు జగ్జీవన్ రామ్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఉత్సవాలను ములుగు జిల్లాలో ఏ గత మూడు సంవత్సరాలుగా అధికారులకు విజ్ఞప్తి చేసిన మొక్కుబడిగా చేస్తున్నారు కనుక ఈ ఉత్సవ మహోత్సవ ఈ సంవత్సరం అయినా ఘనంగా నివసించిన రోజు లేదు కనుక ఈ సంవత్సరం ఉత్సవాల సందర్భంగా నైనా మహనీయుల త్యాగాలను కొనియాడుతూ కళారూపాలకు సంబంధించిన ప్రోగ్రాం పెట్టి బాబు జగ్జీవన్ రామ్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవిత చరిత్రను నాటక రూపంలో ములుగు జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించాలని ములుగు జిల్లా కలెక్టర్ కు ములుగు జిల్లా జిల్లా కలెక్టర్ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారికి విజ్ఞప్తి తెలంగాణ రాష్ట్రంలో ప్రతి జిల్లాలలో ఈ ఉత్సవ కార్యక్రమాలు దళిత సంఘాలకు కార్యక్రమాలు బాధ్యతలు అప్పగించి చాలా ఘనంగా నిర్వహించు తారు కానీ ములుగు జిల్లాలో మొక్కుబడిగానే జరుగుతున్నవి బాబు జగ్జీవన్ రావ్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఉత్సవాలు కనుక ఇక్కడ నుండైనా షెడ్యూల్ కులాల అధికారి ములుగు జిల్లా కలెక్టర్ అధికారి ఏజెన్సీలో ఉండబడిన ములుగు జిల్లా తెలంగాణలో ప్రథమ స్థానంలో ఉత్సవాలు జరిపించాలని ఈ అధికారులకు ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి విజ్ఞప్తితో కూడుకున్న డిమాండ్ చేయడం జరిగింది. ములుగు ఎమ్మెల్యే తెలంగాణ మంత్రివర్యులు దానసరి అనసూయ శీతక్క తక్షణమే మహనీయుల ఉత్సవాలు ఘనంగా నివసించడం కోసం ములుగు జిల్లాలో ఉండబడిన దళిత ఆదివాసి సంఘాల నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి దళిత గిరిజన సంఘాలకే ఉత్సవాల కమిటీ బాధ్యతలు అప్పగించాలని గౌరవ మంత్రివర్యులు సీతక్కకు విజ్ఞప్తి చేయడం జరిగింది. ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్ మాదిగ



# ఐదుగురు గంజాయి స్మగ్లర్లకు 20 ఏళ్ల జైలు శిక్ష



**(హనుమకొండ జై భీమ్ న్యూస్)**

ఆత్మకూర్ గంజాయి స్మగ్లింగ్ కు పాల్పడిన ఐదుగురు నిందితులకు 20 ఏళ్ల జైలు శిక్షతోపాటు, లక్ష రూపాయల జరిమానా విధిస్తూ హనుమకొండ మొదటి అదనపు జిల్లా కోర్ట్ న్యాయమూర్తి బి. అపర్ణాదేవి బుధవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు శాయంపేట, ఆత్మకూర్ మండలాలకు చెందిన పావురాల వెంకటేష్, అబ్బోజు వెంకటేష్,పరుపల్లి కార్తీక్, అనంతుల సాంబయ్య కొక్కరకొండ చంద్రయ్యలు సులభంగా డబ్బు సంపాదించాలనే ఆలోచన నిందితులందరు, ఓ ముఠాగా ఏర్పడి, ఆంధ్రప్రదేశ్ విశాఖపట్నం ప్రాంతంలో పెద్ద మొత్తంలో తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి, ఎక్కువ మొత్తంలో మహారాష్ట్రలో విక్రయించేందుకు, రహస్యంగా కార్లో స్మగ్లింగ్ పాల్పడుతున్న ఐదు నిందితులను ఆత్మకూరు పోలీసులు చౌలపల్లి గ్రామ శివారు ప్రాంతంలో అరెస్ట్ చేసి వీరి నుండి 100 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అప్పటి ఆత్మకూరు ఇన్స్పెక్టర్ రాజలక్ష్మి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.నేరం రుజువు కావడంతో న్యాయస్థానం శిక్ష ఖరారు చేసింది. ప్రాసిక్యూషన్ తరపున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి. రాజమల్లారెడ్డి వాదించగా, ప్రస్తుతం ఇన్స్ స్పెక్టర్ ఆర్.సంతోష్,కోర్టు లైజన్ మహిళా ఆఫీసర్ కె. పరమేశ్వరి, కానిస్టేబుల్ ఆర్. ఉమేష్ పలువురు సాక్షులను కోర్టులో హాజరుపర్చారు

# నిషేధిత ప్లాస్టిక్ తయారీపై టాస్క్‌ఫోర్స్ కొరడా

**రూ.12 లక్షల స్టాక్ స్వాధీనం, నిర్వాహకుడిపై కేసు నమోదు**



**వరంగల్, 01 ఏప్రిల్ 2026(జై భీమ్ క్రైమ్ న్యూస్)**

పర్యావరణ పరిరక్షణకు విఘాతం కలిగించే నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తుల తయారీపై వరంగల్ పోలీస్ కమిషనరేట్ టాస్క్‌ఫోర్స్ కఠిన చర్యలు చేపట్టింది. నగర శివారు ఏనుమాముల మార్కెట్ సమీపంలో ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ నిషేధిత ప్లాస్టిక్ వస్తువులు తయారు చేస్తున్న ‘ఉమానాగ్ పాలిమర్స్’ సంస్థపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ పర్యవేక్షణలో, ఇన్‌స్పెక్టర్ జి. బాబులాల్ నేతృత్వంలో ఈ దాడులు జరిగాయి. తనిఖీల్లో భాగంగా ప్రభుత్వం నిషేధించిన తక్కువ మైక్రాన్ కలిగిన ప్లాస్టిక్ గ్లాసులను భారీ స్థాయిలో తయారు చేసి నిల్వ ఉంచినట్లు అధికారులు గుర్తించారు. ఈ దాడుల్లో సుమారు రూ.12 లక్షల విలువైన నిషేధిత ప్లాస్టిక్ గ్లాసులు, అలాగే తయారీకి ఉపయోగించే ముడి సరుకును స్వాధీనం చేసుకున్నారు. సంస్థ నిర్వాహకుడు తోట ప్రసాద్ (54), శివనగర్ నివాసి పై కేసు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు ప్రారంభించారు. పర్యావరణ నిబంధనలు ఉల్లంఘించినందుకు గాను గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (డబ్ల్యూఎంసి) హెల్త్ అండ్ శానిటేషన్ విభాగం అధికారులు రూ.50,000 జరిమానా విధించి, యూనిట్‌కు జి డబ్ల్యూఎంసి నోటీసులు జారీ చేశారు. ఈ తనిఖీల్లో డబ్ల్యూఎంసి అధికారులు భాస్కర్, గోల్కొండ శ్రీను, జె. భీమయ్య పాల్గొన్నారు. ఈ ఆపరేషన్‌లో టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ జి. బాబులాల్, ఎస్‌ఐ బి. ఉప్పలయ్య, ఏఎస్‌ఐ కె. సుధాకర్, కానిస్టేబుళ్లు మహమ్మద్ గౌస్ పాషా, అంజయ్య, శ్యామ్‌సుందర్ తదితరులు పాల్గొన్నారు. ప్లాస్టిక్ నియంత్రణ చట్టం, పర్యావరణ పరిరక్షణ నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ హెచ్చరించారు. నగరంలో ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై నిరంతర నిఘా కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# తెలంగాణలో ఐదు రోజుల పాటు వర్షాలు

**హైదరాబాద్ వాతావరణ కేంద్రం**


**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

తెలంగాణ రాష్ట్రంలో ఐదు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈరోజు, రేపు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వడగళ్ల వాన కురిసే అవకాశం ఉందని తెలిపింది. గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఈరోజు, రేపు పలు జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. ఆదిలాబాద్, అసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. రేపు కామారెడ్డి, సంగారెడ్డి, మెదక్, వికారాబాద్ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. హైదరాబాద్ నగరంలో ఆకాశం మేఘావృతమై ఈరోజు, రేపు తెలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశముందని వెల్లడించింది.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# ప్రజల మధ్యే జీవించే నాయకుడు

**కనపర్తి కిరణ్ సేవలకు ప్రశంసలు**
**66వ డివిజన్ అభివృద్ధికి అంకితభావం... కాంగ్రెస్ ఆశయాలను ప్రజల్లో నాటుతున్న కిరణ్**
**సాధారణ కార్యకర్త నుంచి డివిజన్ అధ్యక్షుడిగా ఎదిగిన ప్రయాణం**
**యువ నాయకత్వంతో పార్టీ బలోపేతానికి కృషి -**
**రూ.4 కోట్ల అభివృద్ధి పనులతో డివిజన్‌కు కొత్త రూపు**
**పేదల కోసం సంక్షేమ పథకాల అమలులో ముందంజ -**
**ప్రజల సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుండే నాయకుడు**
**ప్రజలతో మమేకమై విశ్వాసం పొందిన నాయకత్వంతో కాంగ్రెస్ ఆశయాలను ప్రజల్లో బలంగా నాటుతున్న కిరణ్**
**కార్యకర్తల మద్దతుతో ఎదుగుతున్న ప్రజానాయకుడు -**
**సేవే లక్ష్యంగా రాజకీయాల్లో ముందుకు సాగుతున్న కిరణ్**
**భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరే అవకాశాలు**



**హసన్‌పర్తి, 01 ఏప్రిల్ 01, 2026 (జై భీమ్ న్యూస్)**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 66వ డివిజన్‌లో కనపర్తి కిరణ్ ప్రజాసేవకు ప్రతీకగా నిలుస్తున్నారు. ప్రజల మధ్యే ఉండి వారి సమస్యలను స్వయంగా తెలుసుకుని పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసే నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఏర్పడింది. సాధారణ కార్యకర్తగా ప్రారంభమైన ఆయన రాజకీయ ప్రయాణం నేటి స్థాయికి చేరుకోవడం ఆయన క్రమశిక్షణ, కృషి, ప్రజల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనం. 2009లో కాంగ్రెస్ పార్టీలో క్రియాశీల కార్యకర్తగా రాజకీయాల్లో అడుగుపెట్టిన కిరణ్, ప్రారంభం నుంచే పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. 2009--2011 మధ్య ఎన్ఎస్‌యూఐ ఉపాధ్యక్షుడిగా యువతలో పార్టీ బలోపేతానికి కృషి చేశారు. అనంతరం 2011--2013 వరకు హసన్‌పర్తి మండలం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా, 2013--2017 మధ్య వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వహించారు. ఆయన సేవలను గుర్తించిన పార్టీ నాయకత్వం 2021లో 66వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష బాధ్యతలను అప్పగించింది. అప్పటి నుంచి 2026 వరకు ఆ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే సహకారంతో డివిజన్‌లో సుమారు రూ.4 కోట్లకు పైగా అభివృద్ధి పనులు చేపట్టడంలో కనపర్తి కిరణ్ కీలక పాత్ర పోషించారు. ముఖ్యంగా రహదారులు, డ్రైనేజ్ వ్యవస్థ, తాగునీటి సదుపాయాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధిపై దృష్టి సారించి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచారు. అదేవిధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి చేరవేయడంలో కూడా ఆయన ముందున్నారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, రేషన్ కార్డుల సాధనలో సహాయం చేస్తూ అనేక కుటుంబాలకు అండగా నిలిచారు. ప్రతి అర్హుడికి న్యాయం చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్న నాయకుడిగా ఆయనకు మంచి పేరు వచ్చింది. ప్రజలతో మమేకమై పనిచేయడం కనపర్తి కిరణ్ ప్రత్యేకత. ఏ సమస్య వచ్చినా ప్రజలు నేరుగా ఆయనను సంప్రదించే స్థాయికి ఆయన చేరుకున్నారు. చిన్న సమస్య అయినా, పెద్ద సమస్య అయినా వెంటనే స్పందిస్తూ పరిష్కారానికి కృషి చేయడం ఆయన నాయకత్వాన్ని మరింత బలపరుస్తోంది. ప్రజల బాధలను తనవిగా భావిస్తూ సేవ చేయడం వల్ల ఆయనకు విశేష గౌరవం లభిస్తోంది. తన కృషి, అంకితభావం, ప్రజల మద్దతుతో కనపర్తి కిరణ్ కాంగ్రెస్ పార్టీలో క్రమంగా ఎదుగుతున్నారు. డివిజన్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయడంలో ఆయన పాత్ర కీలకమని పార్టీ నాయకులు అభిప్రాయపడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ ఆశయాలను ప్రజలలో బలంగా నాటుతూ విశ్వసనీయ నాయకుడిగా నిలుస్తున్నారు. "ప్రజల కోసం పని చేస్తే గుర్తింపు సహజంగా వస్తుంది" అనే నమ్మకంతో ముందుకు సాగుతున్న కనపర్తి కిరణ్, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు చేరుకుంటారని స్థానికులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. 66వ డివిజన్ అభివృద్ధి, ప్రజల సంక్షేమం, పార్టీ బలోపేతం అనే లక్ష్యాలతో ముందుకు సాగుతున్న ఆయన నిజమైన ప్రజానాయకుడిగా ఎదుగుతున్నారని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.

## గౌరవ డాక్టరేట్ మరియు అంబేద్కర్ పూలే ఇంటర్నేషనల్ అవార్డుల కొరకు దరఖాస్తుల ఆహ్వానం డా.కాయితి శంకర్ రాష్ట్ర కోఆర్డినేటర్





**(వరంగల్ జై భీమ్ న్యూస్)**

వరంగల్ ఏప్రిల్ 01: సమాజంలో వివిధ రంగాలలో అత్యుత్తమ సేవలు అందించిన వారికి 2026 సంవత్సరంకుగాను లూసియాన యూనివర్సిటీ (అమెరికా) గౌరవ డాక్టరేట్ మరియు అంబేద్కర్ పూలే ఇంటర్నేషనల్ అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు అవార్డు సెలక్షన్ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ బుధవారం పత్రిక ప్రకటన లో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన వారికి సామాజిక సేవలు చేసిన వారికి ఉపాధ్యాయలు, ప్రభుత్వ ఉద్యోగులు కళా రంగం,కరాటే, యోగా బ్యూటిషన్, జర్నలిజం పొలిటిషన్ ,మరియు వివిధ రంగాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారిని గుర్తించి వారికి గౌరవ డాక్టర్ మరియు అంబేద్కర్ ,పూలే ఇంటర్నేషనల్ మరియు జనరల్ అవార్డులు ప్రధానం చేయడం జరుగుతుంది సెలక్షన్ అయినవారికి ఈనెల 19వ తేదీన మహారాష్ట్ర పూణేలో అవార్డు ప్రదానం చేయబడుతుంది దరఖాస్తు చేసుకునే వారు ఈ నెల 10వ తేదీ వరకు 9491322556 నెంబర్ కు వాట్సాప్ ద్వారా దరఖాస్తు పంపించగలరు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ జట్టి రవికుమార్ కరీంనగర్ జిల్లా కోఆర్డినేటర్ కొంపల్లి సాగర్ మాధారపు విజయ్, రడపాక అరుణ్,మాధారపు సృజన్ , తాటికాయల చందు తదితరులు పాల్గొన్నారు

## వరంగల్ భూకంప, వాతావరణ హెచ్చరికలపై లోక్‌సభలో ఎంపీ కడియం కావ్య ప్రశ్న

**న్యూ ఢిల్లీ, 01 ఎప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**



వరంగల్ జిల్లాలో శరవేగంగా విస్తరిస్తున్న పట్టణ విస్తరణ, మౌలిక వసతుల అభివృద్ధి నేపథ్యంలో భూకంప సంబంధిత ప్రమాదాలపై ఆందోళన వ్యక్తం చేస్తూ వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య లోక్‌సభలో ప్రస్తావించారు. వర్షాలు, ఉష్ణతరంగాలు, ఉరుములు--మెరుపులకు ముందస్తు హెచ్చరికలు అందించేందుకు ప్రత్యేక డాప్లర్ వెదర్ రాడార్ లేదా ఆధునిక పర్యవేక్షణ వ్యవస్థలపై వివరాలు కోరారు. అదేవిధంగా వరంగల్ వంటి ఉష్ణతరంగాలు, అనియంత్రిత వర్షాలకు గురయ్యే ప్రాంతాల్లో వాతావరణ మార్పులకు తట్టుకునే సామర్థ్యం (క్లైమేట్ రెసిలియన్స్) పెంపు, విపత్తు నిర్వహణ చర్యలపై కేంద్రం తీసుకుంటున్న చర్యలను వివరించాలన్నారు. భూకంప పరిశీలనా కేంద్రాలు, ఆటోమేటిక్ వెదర్ స్టేషన్లు, వాతావరణ పరిశోధన కేంద్రాల ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం అవసరమని సూచించారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అడిగిన ప్రశ్నకు భూ విజ్ఞాన శాఖ సహాయ మంత్రి డా. జితేంద్ర సింగ్ లోక్‌సభలో లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. వరంగల్ జిల్లా సీస్మిక్ జోన్-×× (తక్కువ ప్రమాద స్థాయి)లో ఉందని పేర్కొన్నారు. జిల్లాలో మైక్రోజోనేషన్ అధ్యయనాలు ఇప్పటివరకు చేపట్టలేదని తెలిపారు. ప్రస్తుతం ఐదు ఆటోమేటిక్ వెదర్ స్టేషన్లు పనిచేస్తున్నాయని వెల్లడించారు. వరంగల్‌కు ప్రత్యేక డాప్లర్ వెదర్ రాడార్ ఏర్పాటు ప్రణాళికలో లేదని, హైదరాబాద్, విశాఖపట్నం కేంద్రాల్లో ఉన్న ఎస్-బ్యాండ్ రాడార్లు పూర్తి కవరేజ్ ఇస్తున్నాయని పేర్కొన్నారు. ముందస్తు హెచ్చరిక వ్యవస్థలను బలోపేతం చేస్తూ నౌకాస్ట్‌లు, మొబైల్ యాప్‌లు, అలర్ట్‌ల ద్వారా సమాచారాన్ని చేరవేస్తున్నామని తెలిపారు. అయితే వరంగల్ జిల్లాలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక డాప్లర్ వెదర్ రాడార్ ఏర్పాటు, అదనపు భూకంప పరిశీలనా కేంద్రాలు, ఆటోమేటిక్ వెదర్ స్టేషన్ల విస్తరణ, వాతావరణ పరిశోధన కేంద్రాల ఏర్పాటు చేయాలని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య కేంద్రాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసి ఈ మౌలిక వసతులను త్వరితగతిన అభివృద్ధి చేయాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య డిమాండ్ చేశారు.

## పశుసంవర్ధక శాఖ 75% రాయితీతో పశుగ్రాస విత్తనాలు

**పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలి**
**మండల పశువైద్యాధికారి డా. రాజేందర్ సూచన**

**ఏప్రిల్ 01, జైభీమ్ ప్రతినిధి: (వరంగల్ / వర్ధన్నపేట):**



పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పాడి రైతులకు శుభవార్త. 75 శాతం రాయితీతో పశుగ్రాసం (జొన్న రకం) విత్తనాలు పశువైద్య కేంద్రాలు, పశు ఉపకేంద్రాలలో అందుబాటులో ఉంచినట్లు మండల పశువైద్యాధికారి డాక్టర్ ఎం. రాజేందర్ తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని పశువులకు పచ్చి మేత కొరత లేకుండా ఉండేందుకు ఈ పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తున్నదని ఆయన పేర్కొన్నారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని పశు గ్రాస విత్తనాలను తీసుకెళ్లి పశు వులకు సమృద్ధిగా మేత అందించాలని సూచించారు.పాడి పరిశ్రమ అభివృద్ధికి ఇది దోహదపడుతుందని, ప్రతి రైతు ఈ రాయితీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## అభివృద్ధిలో కాజీపేట రూపురేఖలు మారుస్తాం: ఎమ్మెల్యే నాయిని





**కాజీపేట, ఏప్రిల్ 1 / జై భీమ్ న్యూస్ :**

వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని కాజీపేట ప్రాంతాన్ని అభివృద్ధిలో ముందంజలో నిలపాలని సంకల్పంతో ప్రభుత్వం వేగంగా చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. గత పాలనలో కాజీపేట తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని, ఇప్పుడు ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి కొత్త దిశగా సాగుతోందని ఎమ్మెల్యే నాయిని స్పష్టం చేశారు. 99 రోజుల ప్రణాళిక ప్రగతి పాలనలో భాగంగా, 63వ డివిజన్ జూబ్లీ మార్కెట్ రోడ్డులో రూ.50 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి ముఖ్య అతిథులుగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గతంలో రాజకీయ ప్రయోజనాల కోసం శిలాఫలకాలు మాత్రమే ఏర్పాటు చేసి పనులు వదిలేసిన ఉదాహరణలు ఉన్నాయని విమర్శించారు. అయితే ప్రస్తుతం అలాంటి పరిస్థితులకు ముగింపు పలికి, శంకుస్థాపన చేసిన పనులను వేగంగా పూర్తి చేసే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. అభివృద్ధి పనులకు భారీగా నిధులు కేటాయిస్తూ, కాజీపేట రూపురేఖలను పూర్తిగా మార్చే దిశగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. కాజీపేటలో వైద్య రంగంలో కూడా నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టామని, ప్రజలు గత పాలనతో పోల్చి ప్రస్తుత ప్రభుత్వ పనితీరును అర్థం చేసుకోవాలని సూచించారు. కొంతమంది నాయకులు ఎన్నికల సమయంలో మాత్రమే కోచ్ ఫ్యాక్టరీ, రైల్వే డివిజన్, బస్ స్టాండ్ వంటి అంశాలపై ఆందోళనలు చేస్తూ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని విమర్శించారు. రాజకీయాలు, పార్టీలకు అతీతంగా అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని, ప్రజల మద్దతుతో కాజీపేటను ఆదర్శవంతమైన ప్రాంతంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో సంక్షేమం, అభివృద్ధి రంగాల్లో ప్రత్యేక దృష్టి సారించడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అలాగే నియోజకవర్గానికి 3500 ఇళ్లను కేటాయించగా, ప్రస్తుతం ప్రతి డివిజన్‌లో ఇళ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ వారి అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## ఆక్రమణలతో అదృశ్యమైన 33 అడుగుల బాట

### పునరుద్ధరణకు రైతుల ఆందోళన, అధికారులకు వినతి

**హసన్ పర్తి, 01 ఎప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**



హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం వంగపహాడ్ గ్రామ శివారులోని సర్వే నెంబర్ 324 నుండి దామెర మండలం వెంకటాపురం గ్రామ శివారు సరిహద్దుల వరకు పూర్వ కాలంలో నక్షలో నమోదైన 33 అడుగుల బాట (రోడ్డు) ప్రస్తుతం ఆక్రమణకు గురైందని రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పలు గ్రామాలకు అనుసంధానంగా ఉండే ఈ ముఖ్యమైన రహదారి ఆక్రమణల కారణంగా పూర్తిగా ఉపయోగించుకోలేని పరిస్థితి ఏర్పడిందని వారు పేర్కొన్నారు. ఈ బాటను తిరిగి పునరుద్ధరించి, అసలు హద్దులను స్పష్టంగా నిర్ధారించాలని కోరుతూ వంగపహాడ్, భైరన్‌పల్లి, దామెర, వెంకటాపురం గ్రామాలకు చెందిన సుమారు 50 మంది రైతులు బుధవారం రోజున హసన్‌పర్తి మండల తహసీల్దార్ పూజారి కిరణ్ కుమార్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ హసన్‌పర్తి మండల అధ్యక్షుడు డాక్టర్ బండి రజినికుమార్ పాల్గొని రైతులకు మద్దతు తెలిపారు. రైతుల సమస్యను శ్రద్ధగా విన్న తహసీల్దార్ పూజారి కిరణ్ కుమార్ వెంటనే స్పందిస్తూ, సంబంధిత రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌కు ఆ ప్రాంతాన్ని పరిశీలించి సర్వే నిర్వహించాలని ఆదేశించారు. ప్రభుత్వ రికార్డుల ఆధారంగా నిజమైన హద్దులను గుర్తించి, రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వి కాకతీయ యూనివర్సిటీ ఇంచార్జ్ డాక్టర్ జెట్టి రాజేందర్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు డాక్టర్ బండి రజినికుమార్ మాట్లాడుతూ, పూర్వం నుంచే ప్రజల రాకపోకలకు ఉపయోగపడుతున్న ఈ 33 అడుగుల బాటను కొంతమంది వ్యక్తులు అక్రమంగా ఆక్రమించడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే అధికారులు స్పందించి సర్వే ద్వారా అసలు హద్దులను నిర్ధారించి, బాటను పూర్తిస్థాయిలో పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని త్వరితగతిన చర్యలు తీసుకోకపోతే పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. హసన్ పర్తి తహసీల్దార్ పూజారి కిరణ్ కుమార్ మాట్లాడుతూ, "రైతులు ఇచ్చిన వినతిని ప్రాధాన్యతగా తీసుకున్నాం. సంబంధిత అధికారులతో కలిసి త్వరలోనే స్థల పరిశీలన చేపట్టి సర్వే నిర్వహిస్తాం. ప్రభుత్వ రికార్డుల ప్రకారం హద్దులను ఖరారు చేసి, అవసరమైన చర్యలు తీసుకుంటాం. ఎలాంటి ఆక్రమణలు ఉన్నా వాటిపై చట్టపరమైన చర్యలు తీసుకుని రైతులకు న్యాయం జరిగేలా చూస్తాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జట్టి రవీందర్, రాజగోపాల్ రెడ్డి, శంకర్ రెడ్డి, చేరలు, కుమార్, సారయ్య, రాజకుమార్, విక్రమ్, బిక్షపతి, రాజయ్య, రాజు, సూరయ్య, స్వామి, రవి తదితర రైతులతో పాటు పలువురు గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వేసవి కాలంలో త్రాగు నీటి సమస్య ప్రజలకు లేకుండా చూడాలి



**ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణాలు పూర్తి చేయాలి**
**మంత్రి సీతక్క సంబంధిత అధికారులతో ఆదేశించారు**

**ములుగు ఏప్రిల్ 01: జైభీమ్ న్యూస్**

ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఈ రోజు మంత్రి సీతక్క హాజరై కలెక్టర్ టి. ఎస్ దివాకర్ తో కలసి త్రాగు నీటి సమస్య, ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణాలపై జిల్లా ఉన్నత అధికారులతో సమిక్ష సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతు వేసవి కాలములో. త్రాగు నీటి ఏద్దడి తేలేత్తకుండా చూడాలని గుత్తికొయ ప్రాంతాలలో ప్రత్యేక ప్రణాళిక చేతి పంపు ట్యాంకర్ ద్వారా త్రాగునీరు అందించాలి. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి అయ్యేలా అధికారులు చూడాలని లబ్ధిదారులతో సమావేశం ఏర్పాటు చేసుకొని నిర్మాణాలలో వేగం పెంచేలా చూడాలి మంజూరు అయిన ఇండ్ల లబ్ధిదారులు ఇప్పటివరకు గ్రౌండింగ్ చేయకపోతే దానికి గల కారణాలు సేకరించి లబ్ధిదారులు మహిళా సంఘాలలో ఉంటే వారికి వెంటనే లక్ష రూపాయల రుణం అంది విధంగా చూడాలని అన్నారు జిల్లాలోని ప్రతి ఏకరాకు రాగులూరు అందించాలని ఉద్దేశంతో మొట్టమొదటిసారిగా 200 కోట్ల రూపాయలు నిధులతో గోదావరి జలాలను జిల్లాకు మళ్ళించడం జరుగుతుందని స్పష్టం చేశారు అధికారులు అప్రమత్తంగా ఉంటూ బాధ్యతగా విధులు నిర్వహించాలని గ్రామపంచాయతీలకు మంజూరు చేసిన నిధులను నీయమ్మ నిబంధనల ప్రకారం ఉపయోగించుకోవాలని ఎట్టి పరిస్థితుల్లో ప్రజాధనాన్ని వృధా చేయకుండా చూసుకోవాలని సూచించారు జిల్లా అభివృద్ధి కోసం మెరుగైన ప్రణాళికను సిద్ధం చేయాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జీ స్థానిక సంస్థలు సంపత్ రావు గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి ఆర్డీవో వెంకటేష్ ఆర్ డబ్ల్యు ఎస్ సి ఈ సురేష్ ఈ మాణిక్యరావు ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు



# ప్రజల మధ్యే సంక్షేమం

**నేరుగా లబ్ధిదారుల చేతికి కోట్ల చెక్కులు**
**గత పాలనలో అర్జీలు దూరం**
**ఇప్పుడు ప్రజల ముందే సంక్షేమం అందిస్తున్న ప్రజా ప్రభుత్వం**
**చెక్కుల పంపిణీ లో ఎమ్మెల్యే నాయిని**



**హనుమకొండ / జై భీమ్ న్యూస్ :**

వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా పారదర్శకంగా అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ మరియు కాజీపేట మండలాలకు చెందిన మొత్తం 226 మంది లబ్ధిదారులకు రూ.2,26,26,216 విలువైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. అదేవిధంగా 176 మంది లబ్ధిదారులకు రూ.53,25,500 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వంలో సంక్షేమం అంటే కేవలం పథకాల ప్రకటనలు కాదు, ప్రజల ముందే, వారి చేతుల్లోకి నేరుగా సహాయం అందించడం అని తెలిపారు. లబ్ధిదారులను స్వయంగా పిలిపించి, గౌరవప్రదంగా కూర్చోబెట్టి చెక్కులు అందించడం ద్వారా ప్రభుత్వం ప్రజలకు ఎంత చేరువలో ఉందో నిరూపిస్తున్నామని పేర్కొన్నారు. గత పాలనలో ప్రజలు తమ సమస్యలు చెప్పుకోవడానికి కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేదని, అర్జీలు కూడా పట్టించుకునే పరిస్థితి లేకపోయిందని విమర్శించారు. కానీ ప్రస్తుతం ప్రతి అర్హుడికి సంక్షేమం చేరేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలను ప్రజలందరికీ చేరవేసే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని, ముఖ్యంగా పేదలు, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యమని తెలిపారు. ప్రజలు ప్రభుత్వంపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా, రానున్న ఎన్నికల్లో ప్రతి పౌరుడు తన ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రజాస్వామ్య బలోపేతానికి ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని సూచించారు. ఈ కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి , కార్పొరేటర్లు మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## వర్ధన్నపేట మార్కెట్ యార్డ్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటాం:ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**మార్కెట్ కమిటీ ప్రతినిధుల వినతి పత్రం సమర్పణ.**
**లింక్ రోడ్లు, మౌలిక వసతులపై హామీ**



**ఏప్రిల్ 01 జైభీమ్ ప్రతినిది:(వరంగల్ /వర్ధన్నపేట)**

వ్యవసాయ మార్కెట్ కమిటీ, వర్ధన్నపేట చైర్మన్ నరుకుడు వెంకటయ్య ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు, మార్కెట్ కార్యదర్శి కలిసి బుధవారం వర్ధన్నపేట శాసనసభ్యులు కే ఆర్ నాగరాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్‌లో రైతుల సౌకర్యార్థం పలు అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు లింక్ రోడ్ల నిర్మాణానికి మార్కెటింగ్ మినిస్టర్ ద్వారా నిధులు మంజూరు చేయించాలని కోరారు. దీనిపై ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు స్పందిస్తూ, అవసరమైన ప్రతిపాదనలు పంపించి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి ఎం. శ్రీనివాస రాజు, పాలకవర్గ సభ్యులు ఎండీ ఖాజా మియా, బండి సంపత్, ఎండీ మహమూద్, అల్లే కొమురయ్య, కాటబోయిన సంపత్, ఎద్దు శ్రీను, మాల్యాల దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ఆపద్బాంధవుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దే

**జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు**



**ఏటూరునాగారం ఏప్రిల్ 01:జైభీమ్ న్యూస్**

ఈ రోజు ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు సర్పంచ్ శ్రీలత మాట్లాడుతు రైతు బందు పథకం ద్వారా పెట్టుబడి సాయం 2723కోట్లు 92 లక్షల పంపిణి రైతు బీమా పథకం కింద 3314 మంది రైతులకు 165కోట్ల 75 లక్షల అందచేత విద్యుత్ విజయాలు యావత్ భారతదేశంలోనే సంచలనాలు. వ్యవసాయ రంగంలో అప్రతిహత విజయాలు తెలంగాణకే సొంతం ఆ ఘనత ముమ్మాటికీ ముఖ్యమంత్రి కేసీఆర్ దే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు బంధావుడు వ్యవసాయానికి పెట్టుబడి సాయంగా సాలిన ఎకరాలు 10వేల రూపాయలు అందించినారు, అని జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ బాబు అన్నారు రైతులను సగర్వంగా తలెత్తుకునేటట్టు చేసింది కేసీఆర్ రైతులకు రైతు బంధును ఇచ్చి రైతు బాంధవుడుగా నిలిచింది కేసీఆర్ గోదావరి నీళ్లను వోడిసిపట్టి రైతులకు అందించింది కేసీఆర్ ప్రాజెక్టుల రూప కల్పన చేసి బీడు భూములను సైతం పచ్చని మాగాళ్ళుగా మార్చింది కేసీఆర్ రైతు సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగింది కేసీఆర్ రైతు బీమా పథకాన్ని పెట్టి రైతు కుటుంబానికి బాసటగా నిలిచింది కేసీఆర్ రైతుల ముఖాలలో ఆనందాన్ని చూసింది కేసీఆర్ రైతులను రారాజులను చేసి ప్రపంచ పటంలో నే రైతులను నిలబెట్టింది మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు బంధావుడు

## గ్రామసభలను విజయవంతంగా నిర్వహించాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి**
**గ్రామ వార్డు సభల నిర్వహణపై అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా కలెక్టర్**






**హన్మకొండ, 01 ఎప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను గ్రామసభలలో ప్రజలకు వివరించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ఆదేశించారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, తహసిల్దార్లతో గురువారం నిర్వహించే గ్రామ సభలకు చేయాల్సిన ఏర్పాట్లపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద నిర్వహించే గ్రామ సభలలో ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలన్నారు. వివిధ ప్రభుత్వ పథకాలు పొందిన లబ్ధిదారులతో గ్రామసభలలో మాట్లాడించాలన్నారు. గ్రామాల అభివృద్ధికి కావాల్సిన ప్రణాళికను తీర్మానం చేయాలన్నారు. గ్రామసభలలో ప్రజా ప్రతినిధులు పాల్గొనే విధంగా చూడాలన్నారు. గ్రామసభల నిర్వహణ సంబంధించిన ఏర్పాట్ల గురించి కలెక్టర్ పలు సలహాలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.రవి, డిఆర్డిఓ మేన శ్రీను, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, మున్సిపల్ అధికారులు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గ్రామ సభలను విజయవంతంగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ సత్య శారద







**గ్రామ, వార్డు సభల నిర్వహణపై అధికారులతో వీడియో కాన్ఫరెన్స్**

**వరంగల్, 01 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను గ్రామ సభల ద్వారా ప్రజలకు సమగ్రంగా వివరించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల ప్రత్యేక అధికారులు, జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, తహసిల్దార్లతో గ్రామ, వార్డు సభల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద నిర్వహించే గ్రామ సభల్లో ప్రభుత్వ పథకాల వివరాలను స్పష్టంగా ప్రజలకు తెలియజేయాలని సూచించారు. వివిధ పథకాల ద్వారా లబ్ధి పొందిన వారికి సభల్లో మాట్లాడే అవకాశం కల్పించి, ప్రజల్లో అవగాహన పెంచాలని అన్నారు. గ్రామాల అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలను గ్రామ సభల ద్వారా నిర్ణయించి తీర్మానాలు చేయాలని, ప్రజా ప్రతినిధులు తప్పనిసరిగా పాల్గొనేలా చూడాలని ఆదేశించారు. గ్రామ సభల నిర్వహణలో ఎటువంటి లోపాలు లేకుండా సమన్వయంతో పనిచేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు సంధ్యారాణి, వై వి గణేష్, డి ఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రాం రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, ఆర్డీఓ లు, మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# హనుమకొండ జిల్లాలో హెచ్‌పీవీ వ్యాక్సిన్ కార్యక్రమం ప్రారంభం

డిఎంహెచ్‌ఓ డా. ఎ. అప్పయ్య



**హనుమకొండ, 01 ఏప్రిల్ 2026 (జై భీమ్ న్యూస్)**

జిల్లాలోని పట్టణ ఆరోగ్య కేంద్రాలు, పట్టణ కుటుంబ సంక్షేమ కేంద్రం (జీఎంహెచ్)తో పాటు ఆత్మకూర్, శాయంపేట, అయినవోలు, వంగర, కమలాపూర్, ధర్మసాగర్ ఆరోగ్య కేంద్రాలలో గురువారం నుంచి హెచ్‌పీవీ (హ్యూమన్ పాపిలోమా వైరస్) వ్యాక్సిన్ కార్యక్రమం ప్రారంభమైనట్లు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎ. అప్పయ్య తెలిపారు. సర్వైకల్ క్యాన్సర్ నివారణలో భాగంగా ఈ వ్యాక్సిన్ అత్యంత ప్రయోజనకరమని ఆయన పేర్కొన్నారు. 14 సంవత్సరాలు పూర్తి చేసుకుని 15వ పుట్టినరోజు జరుపుకోబోతున్న బాలికలకు ఈ టీకా ఇవ్వబడుతుందని తెలిపారు. తల్లిదండ్రులు తమ కుమార్తెలకు తప్పనిసరిగా ఈ వ్యాక్సిన్ వేయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ వ్యాక్సిన్ వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవని స్పష్టం చేసిన ఆయన, టీకా కోసం వచ్చే వారు తమ ఆధార్ కార్డు తప్పనిసరిగా వెంట తీసుకురావాలని సూచించారు. జిల్లాలోని అన్ని పనిదినాలలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ వ్యాక్సిన్ అందుబాటులో ఉంటుందని తెలిపారు.

# బాగలకోట ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజి మంత్రి అరవింద లింబవాలి





**బెంగళూరు జై భీమ్ న్యూస్ :**

కర్ణాటక రాష్ట్రంలో జరుగుతున్న రెండు నియోజకవర్గ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం రోజు బాగలకోట నియోజకవర్గ అభ్యర్థుల ఉప ఎన్నికల ప్రచారంలో బిజెపి పార్టీ అభ్యర్థి వీరన్న చరణ్తిమఠం తరపున కర్ణాటక మాజీ మంత్రి, మహదేవపుర నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే అరవింద లింబవాలి బాగలకోట నియోజకవర్గంలోని నవనగర్ వార్డు నం.25 మరియు 26లో స్థానిక ప్రజలతో సమావేశం నిర్వహించి, బిజెపి అభ్యర్థి వీరన్న చరంతిమఠ్‌కు మద్దతుగా ఓట్లు వేయాలని అభ్యర్థించారు. తరువాత ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ అవనీతి కారణంగా రాష్ట్రంలో అహింద వర్గాలకు అన్యాయం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పాలనకు వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ వర్గాలకు అన్యాయం జరిగింది. మునుపటి బిజెపి ప్రభుత్వం ఎస్‌సి ఎస్‌టి కమ్యూనిటీల రిజర్వేషన్‌ను మెరుగుపరిచింది, అయితే నేను అహింద నాయకుడని అని రోజు మాట్లాడే ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రభుత్వం రిజర్వేషన్లను తగ్గించండి ఈ వర్గాలకు అన్యాయం చేసింది. ఎస్ సి ఎస్ టి కమ్యూనిటీల అభివృద్ధికి సంబంధించిన కోట్ల డబ్బు తమ గ్యారంటీ పథకాలకు ఉపయోగించబడుతున్నది ఇది ఖండించదగిన విషయం. కాంగ్రెస్ ఈ ప్రజా వ్యతిరేక ప్రభుత్వం పాలనకు ఈసారి ఉప ఎన్నికలు రెండు నియోజకవర్గాల్లో మన బిజెపి పార్టీ అభ్యర్థులు విజయం సాధించనున్నారు అని అని తెలిపారు. ఈ సందర్భంగా వార్డు నం.25 మున్సిపల్ సభ్యుడు బాస్ వారిది, వార్డు నెం.26 నగర సభ సభ్యులు రవి ధామజీ, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు నాయక్, సీనియర్ నాయకులు శ్రీ తిమ్మన్న వడ్డర్, లక్ష్మణ వడ్డర్, మలియప్ప కిత్తలి, బసప్ప మంటూర్ తదితరులు పాల్గొన్నారు.

# కేయూ ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో ఓరుగంటి కుమారస్వామికి ఘన సన్మానం

**హన్మకొండ, 01 ఎప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయం (కేయూ) దూరవిద్య కేంద్రంలో ఎన్నో సంవత్సరాలుగా నిబద్ధతతో సేవలు అందించి నేడు పదవీ విరమణ పొందిన ఓరుగంటి కుమారస్వామికి ఉద్యోగ సంఘాలు ఘనంగా సన్మానం నిర్వహించాయి. ఈ సందర్భంగా కేయూ ఎన్జీవో ఉద్యోగుల సంఘం, క్లాస్ ఫోర్త్ ఉద్యోగ సంఘం, దూరవిద్య ఉద్యోగ సంఘం నాయకులు కలిసి ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నాయకులు వల్లాల తిరుపతి, తాటి దామోదర్, ప్రభాకర్, తిరుమల్ సింగ్, శ్రీనివాస్ ఠాగూర్, దూరవిద్య ఉద్యోగుల సంఘం అధ్యక్షులు డాక్టర్ శాగంటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఆకునూరి సుధాకర్, గౌస్ పాషా, ఎల్. కృష్ణ ప్రసాద్, కోశాధికారి పద్మ తదితరులు పాల్గొన్నారు. వారు కుమారస్వామికి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేస్తూ పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ,



కుమారస్వామి తన సేవాకాలంలో క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేసి సహచరులకు ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. ఆయన సేవలు దూరవిద్య విభాగానికి విశేషంగా ఉపయోగపడ్డాయని కొనియాడారు. కార్యక్రమంలో కుమారస్వామి కుటుంబ సభ్యులు --- సతీమణి రాధ, కుమారుడు రాజు, కుమార్తె రాణి --- పాల్గొని, ఆయన సేవలను గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. దూరవిద్య ఉద్యోగులు కుమారస్వామి సేవలను ఎప్పటికీ మరువలేమని అభిప్రాయపడ్డారు.

# అంతర్ రాష్ట్ర చైన్ స్నాచింగ్ ముఠా అరెస్ట్

వరంగల్‌లో ఐదు కేసులకు తెరదించిన పోలీసులు





**వరంగల్, 01 ఎప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఒంటరి మహిళలను లక్ష్యంగా చేసుకొని చైన్ స్నాచింగ్‌లకు పాల్పడుతున్న అంతర్ రాష్ట్ర ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. తమిళనాడు రాష్ట్రానికి చెందిన ఇద్దరు నిందితులను వరంగల్ సీసీఎస్, హన్మకొండ పోలీసులు సంయుక్తంగా అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, అరెస్ట్ చేసిన నిందితులు కళ్యాణ సుందరం (30), సెల్వరాజ్ (28) మధురై ప్రాంతానికి చెందినవారు. వీరి వద్ద నుంచి సుమారు రూ.15.20 లక్షల విలువైన 95 గ్రాముల బంగారు ఆభరణాలు, ఒక ద్విచక్ర వాహనం, రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన నిందితుడు కళ్యాణ సుందరం గతంలో పలు చోరీ కేసుల్లో పాల్గొని జైలుకు వెళ్లి వచ్చాడు. అనంతరం సెల్వరాజ్‌తో పరిచయం పెంచుకుని ఇద్దరూ కలిసి సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో చైన్ స్నాచింగ్‌లకు పాల్పడాలని నిర్ణయించుకున్నారు. దీనిలో భాగంగా మట్టెవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక బైక్‌ను దొంగిలించి, అదే వాహనంపై తిరుగుతూ ఒంటరిగా ఉన్న మహిళలను లక్ష్యంగా చేసుకుని వరంగల్ నగరంలోని సుబేదారి, హన్మకొండ, కేయూసీ పోలీస్ స్టేషన్ పరిధుల్లో చోరీలు చేశారు. అదేవిధంగా కర్నూల్‌లో కూడా ఒక ఘటనకు పాల్పడి మొత్తం ఐదు కేసుల్లో నిందితులు ప్రమేయం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసులను ఛేదించేందుకు సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు దర్యాప్తు చేపట్టాయి. సాంకేతిక ఆధారాలతో నిందితులను గుర్తించిన పోలీసులు, వారు మళ్లీ చోరీలకు యత్నిస్తున్న సమయంలో హన్మకొండ బస్ స్టాండ్ సమీపంలో పట్టుకున్నారు. ఈ ఆపరేషన్‌లో ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులను కమిషనర్ అభినందించారు.

**ప్రజలకు పోలీసులు సూచన...**

ఒంటరిగా ప్రయాణించే మహిళలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులను గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

# ఏటూరునాగారం గ్రామ ప్రజలకు విజ్ఞప్తి కోతుల నివారణకు చర్యలు ప్రారంభం

ఏటూరునాగారం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కాకులమర్రి శ్రీలత



**ఏటూరు నాగారం ఏప్రిల్ 01:జై భీమ్ న్యూస్**

ములుగు జిల్లా ఏటూరు నాగారంలో ఎన్నికల హామీని నిలబెట్టుకుంటున్న సర్పంచ్ కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు ఏటూరునాగారం మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో గత కొన్ని సంవత్సరాల నుంచి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న కోతుల బెడదను నివారించేందుకు గ్రామ పంచాయతీ ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని సర్పంచ్ కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ, కోతులను పట్టుకోవడానికి అనుభవజ్ఞులైన బృందాన్ని రప్పించడం జరిగిందని సర్పంచ్ కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు పేర్కొన్నారు. గ్రామంలో ఏ ఏ ప్రాంతాల్లో కోతుల గుంపులు ఎక్కువగా ఉన్నాయో, ఎక్కడ ప్రజలు ఇబ్బంది పడుతున్నారో ఆయా ప్రాంతాల వారు వెంటనే గ్రామ పంచాయతీ కార్యాలయంలో లేదా సంబంధిత అధికారులను సంప్రదించి సమాచారం అందించాలని కోరారు. ఫస్ట్ అయితే కూరగాయల మార్కెట్ రామాలయం వీధి సాయిబాబా గుడి ప్రాంతాల్లో పట్టడం జరుగుతుంది ప్రజల సహకారంతో ఏటూరునాగారంలో కోతుల సమస్యను పూర్తిగా పరిష్కరిస్తామని ఈ సందర్భంగా సర్పంచ్ భరోసా ఇచ్చారు.

# కాజీపేట రైల్వే డివిజన్‌ను తక్షణమే ఏర్పాటు చేయండి: అశ్వినీ వైష్ణవ్‌కు కేటీఆర్ లేఖ



**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

కాజీపేట రైల్వే డివిజన్‌ను తక్షణమే ఏర్పాటు చేయాలని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే కేటీఆర్ లేఖ రాశారు. కేటీఆర్ రాసిన లేఖను బీఆర్ఎస్ ఎంపీల బృందం ఢిల్లీలో కేంద్రమంత్రికి అందించింది. ఈ విజ్ఞప్తికి కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించినట్లు బీఆర్ఎస్ ఎంపీలు తెలిపారు. దక్షిణ మధ్య రైల్వేలోని సికింద్రాబాద్ డివిజన్‌పై పనిభారం విపరీతంగా పెరిగిందని కేటీఆర్ ఆ లేఖలో పేర్కొన్నారు. ప్రస్తుతం సికింద్రాబాద్ డివిజన్ ట్రాక్ పరిధి 2,755 కిలోమీటర్లుగా ఉందని, మున్ముందు వాడి–రాయచూర్, విష్ణుపురం–బీబీనగర్ డబ్లింగ్ పనులు పూర్తయితే ఈ ట్రాక్ పరిధి 3,150 కిలోమీటర్లకు చేరుకుంటుందని తెలిపారు. భారతీయ రైల్వేల పరిపాలనా ప్రమాణాల ప్రకారం ఒక డివిజన్‌కు ఉండాల్సిన పరిమితి కంటే ఇది ఎక్కువ అన్నారు. ఎక్కువ కిలోమీటర్లు, పనిభారం కారణంగా సికింద్రాబాద్ డివిజన్ నిర్వహణ క్లిష్టంగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది రైళ్ల రాకపోకలపై తీవ్ర ప్రభావం చూపుతోందని అన్నారు. కాజీపేట కేంద్రంగా డివిజన్‌ను ఏర్పాటు చేస్తే పరిపాలనా సులువు అవుతుందని అన్నారు. పరిపాలనా సౌలభ్యం, కార్యకలాపాల రీత్యా కాజీపేట డివిజన్ అత్యవసరమని ఆ లేఖలో పేర్కొన్నారు.

# బెంగళూరులో తెలంగాణ టెక్కీ దంపతుల ఆత్మహత్యలో కొత్త కోణాలు

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

బెంగళూరులో తెలంగాణకు చెందిన టెక్కీ దంపతుల ఆత్మహత్య కేసులో కొత్త కోణాలు వెలుగు చూస్తున్నాయి. వారి ఆత్మహత్యకు మానసిక ఒత్తిడి, ఆర్థిక ఇబ్బందులు కారణం కావొచ్చని కూడా తెలుస్తోంది. అదే సమయంలో 'ఏఐ' కారణంగా ఉద్యోగం కోల్పోవడం వారిని మరింత ఆందోళనకు గురి చేసిందని తెలుస్తోంది. తెలంగాణలోని సిద్దిపేటకు చెందిన 32 ఏళ్ల సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ బానుచందర్ రెడ్డి సోమవారం తన అపార్ట్‌మెంట్‌లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకోగా, ఆ తర్వాత కొద్దిసేపటికే, ఐబీఎంలో టెక్కీగా పనిచేస్తున్న అతని భార్య షాజియా, వారు నివసిస్తున్న భవనంలోని 17వ అంతస్తు నుంచి దూకి చనిపోయింది. పోలీసుల దర్యాప్తులో కీలక విషయాలు వెలుగు చూశాయి. అమెరికాలో ఉద్యోగం కోల్పోయిన తర్వాత, భానుచందర్ రెడ్డి దాదాపు ఏడాదిగా బెంగళూరులో ఉద్యోగం కోసం వెతుకుతున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. కృత్రిమ మేధ (ఏఐ) ఉద్యోగాల కోతలో భాగంగా భానుచందర్ రెడ్డిని ఆయన కంపెనీ తొలగించినట్లు తెలుస్తోంది. దీంతో అతడికి స్థిరమైన ఆదాయం లేకుండాపోయింది. చాలాకాలంగా ఉద్యోగం లేకపోవడంతో అతడు తీవ్ర మానసిక ఒత్తిడికి లోనయ్యాడని, దానితో పాటు ఆర్థిక ఇబ్బందులు అతనిని ఆందోళనకు గురి చేశాయని తెలుస్తోంది. మతాంతర వివాహం



కారణంగా భానుచందర్ రెడ్డి కుటుంబం అతనిని దూరం పెట్టినట్లు తెలుస్తోంది. వారి మృతిపై పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది.

# ఈశ్వరా... గోవిందా! హుండీ కలెక్షన్‌లో చిల్లర దందా? - భక్తుల ఆవేదన వెల్లడి

**హైద్రాబాద్, 01 ఎప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

ఆర్థిక సంవత్సరం ముగింపు సందర్భంగా రాష్ట్రంలోని అనేక ఆలయాల్లో హుండీ లెక్కింపు కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. దేవదాయ ధర్మాదాయ శాఖ ఈవోలు, ఇన్స్పెక్టర్లు, ఆలయ సిబ్బంది మరియు కొందరు భక్తుల సమక్షంలో నిబంధనల ప్రకారం లెక్కింపులు జరిగినట్లు అధికారికంగా వెల్లడించారు. లెక్కింపులో ప్రధానంగా పది రూపాయల నోట్ల కట్టలు, పెద్ద మొత్తంలో నాణేలు, కొద్దిగా 20 రూపాయల నోట్లు, అరుదుగా 50, 100 రూపాయల నోట్లు, కొన్ని 500 రూపాయల నోట్లు నమోదు చేయబడ్డాయి. ఈ వివరాలు హుండీ రిజిస్టర్లలో నమోదు చేసినట్లు సమాచారం. అయితే, ఈ ప్రక్రియ తర్వాతే అసలు "చిల్లర దందా" ప్రారంభమవుతోందని కొందరు భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భారీగా వచ్చిన పది రూపాయల నోట్లు, నాణేలను స్థానిక వ్యాపారులకు --- కిరాణా దుకాణాలు, టిఫిన్ సెంటర్లు, బట్టల షాపులు, జనరల్ స్టోర్లకు --- 5 నుండి 10 శాతం కమిషన్‌పై ఇచ్చి, వాటి బదులుగా పెద్ద నోట్లు తీసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. భక్తుల వాదన ప్రకారం, బి గ్రేడ్, సి గ్రేడ్ ఆలయాల్లో కూడా హుండీ ఆదాయం 4 లక్షల రూపాయలకు పైగా నమోదవుతోంది. అందులో కనీసం 2--3 లక్షల రూపాయల విలువైన చిల్లర మార్పిడి జరిగితే, 30 నుండి 40 వేల రూపాయల వరకు కమిషన్ రూపంలో అక్రమ లాభాలు పొందుతున్నారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కొన్ని చోట్ల ఈ మొత్తం 40--50 వేల రూపాయలకు కూడా చేరుతుందని భక్తులు చెబుతున్నారు. ఇంకా ఆశ్చర్యకర విషయం ఏమిటంటే, సాధారణ భక్తులు లేదా చిన్న వ్యాపారులు చిల్లర మార్పిడి కోసం ఆలయ సిబ్బందిని సంప్రదిస్తే "చిల్లర లేదు, అన్నీ అయిపోయాయి" అంటూ సమాధానం ఇస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదే సమయంలో పెద్ద మొత్తంలో చిల్లర బయటకు వెళ్లిపోతుండడం అనుమానాలకు తావిస్తోంది. భక్తులు కోరుతున్నది ఒక్కటే --- పారదర్శకత. హుండీ లెక్కింపు సమయంలో నమోదు చేసిన డినామినేషన్ వివరాలు మరియు బ్యాంకులో జమ చేసినప్పుడు ఉన్న డినామినేషన్ చలానాలను సరిపోల్చి చూస్తే అసలు నిజాలు బయటపడతాయని వారు సూచిస్తున్నారు. ఇప్పటికే పూజా సేవలు, ప్లేట్ కలెక్షన్లు, వివిధ రుసుముల ద్వారా ఆదాయం పొందుతున్న ఆలయాల్లో, ఈ తరహా "చిల్లర కమిషన్ వ్యవహారం" కొనసాగితే అది భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీస్తుందని వారు హెచ్చరిస్తున్నారు. "దేవుడి సన్నిధిలో జరిగే ప్రతి రూపాయి లావాదేవీ పవిత్రంగా ఉండాలి. ఇలాంటి అక్రమాలు జరిగితే అది భక్తుల మనోభావాలకు గాయం చేస్తుంది" అంటూ భక్తులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి ఆరోపణలపై సంబంధిత అధికారులు దృష్టి సారించి, పూర్తి స్థాయి విచారణ చేపట్టి నిజానిజాలు వెలికితీయాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు. ఈ వ్యవహారంపై మరిన్ని కీలక వివరాలు, ఆధారాలతో కూడిన పూర్తి కథనం త్వరలో వెలువడనుంది...




# సుప్రీం తీర్పు స్ఫూర్తిని కోల్పోయింది

**దళిత క్రైస్తవులను టార్గెట్ చేయడమే లక్ష్యమా**
**నిష్పక్షపాతంగా జీవించే క్రైస్తవులపై ప్రభుత్వాలు దాడులు చేయిస్తున్నాయి**
**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా ప్రార్థనల్లో పాల్గొంటారు**
**క్రైస్తవులను నిర్మూలించాలనుకోవడం అసాధ్యమైనది**
**క్రైస్తవులు ప్రత్యక్ష, పరోక్ష దాడులను ఎదుర్కోగల సమర్థులు**
**మతాన్ని ప్రేరేపిస్తూ క్రైస్తవులను చిత్రవధ చేస్తున్నారు**
**మతం పేరిట రక్తంకారేలా దాడులు చేయడం ఎక్కడి సంస్కృతి**
**సుప్రీంకోర్టు తీర్పులో ప్రభుత్వ ఏకపక్ష నిర్ణయం దాగుంది**
**దళిత క్రైస్తవుల ఎస్సీ హోదా అంశంపై పునఃపరిశీలన కోరుతూ క్రైస్తవ హక్కుల రక్షణ సమితి**
**క్రైస్తవ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు డాక్టర్ జన్ను యిర్మియా**



**హైదరాబాద్ జై భీమ్ న్యూస్:-**

దళిత క్రైస్తవులను తీవ్రమైన మనోవేదనకు గురి చేయడానికి ప్రభుత్వాలు న్యాయస్థానాలు సమఉజ్జీవులుగా దాడులు చేస్తున్నాయని దళిత క్రైస్తవ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు డాక్టర్ జన్ను యిర్మియా పేర్కొన్నారు.సుప్రీంకోర్టు విడుదల చేసిన ఏకపక్ష తీర్పుపై క్షేత్రస్థాయి అనుమానాలను వ్యక్తపరుస్తూ తీవ్రంగా ఖండించారు.బుధవారం దళిత క్రైస్తవ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో హైదరాబాద్ ప్రెస్ క్లబ్లో పత్రిక సమావేశం నిర్వహించి సుప్రీంకోర్టు తీర్పు వల్ల ప్రభుత్వాల కక్షపూరిత నిర్ణయం బలపరచడం వల్ల దళిత క్రైస్తవులు ఎదుర్కోబోయే సమస్యలపై సుదీర్ఘమైన అంశాలను వెల్లడించారు.శ్రమ దినాల్లో ఉపవాస ప్రార్థనలు చేసుకుంటున్న క్రైస్తవులపై ప్రభుత్వాలు కుట్రలు చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు.ప్రజాస్వామ్య భారతదేశంలో దళిత క్రైస్తవ హక్కులను ప్రభుత్వాలు కాలరాయడాన్ని సహించలేని విధంగా పరిగణించాలన్నారు.వారు మాట్లాడుతూ దళితులు క్రైస్తవ మతాన్ని స్వీకరించిన సందర్భంలో ఎస్సీ హోదా కొనసాగింపు అంశంపై వెలువడిన న్యాయపరమైన అభిప్రాయాల నేపథ్యంలో, క్రైస్తవ హక్కుల రక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బిషప్ డా. జన్ను యిర్మీయా స్పందిస్తూ, ఆ పరిణామంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసి ఖండించారు. దళిత క్రైస్తవులు సమాజంలో ఇంకా అనేక సామాజిక, ఆర్థిక అన్యాయాలను ఎదుర్కొంటున్నారని, వారి వాస్తవ పరిస్థితులపై సమగ్ర అవగాహన కలిగి ఉండటం అత్యంత అవసరమని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుత పరిస్థితులు, అందుబాటులో ఉన్న గణాంకాలు సామాజిక వాస్తవాలను సమగ్రంగా పరిగణనలోకి తీసుకుని ఈ అంశంపై పునఃపరిశీలన చేయడం సముచితమని అభిప్రాయపడ్డారు. భారత రాజ్యాంగం ప్రతిపాదించిన ఆర్టికల్ 14 (సమానత్వ హక్కు), ఆర్టికల్ 15 (మతం, జాతి, వర్ణం ఆధారంగా వివక్ష నిషేధం), ఆర్టికల్ 17 (అస్పృశ్యత నిర్మూలన), ముఖ్యంగా ఆర్టికల్ 25 (మత స్వేచ్ఛ హక్కు) ప్రతి పౌరుడికి తన మతాన్ని స్వేచ్ఛగా ఆచరించే హక్కును కల్పిస్తున్నాయని ఆయన గుర్తుచేశారు. అలాగే ఆర్టికల్ 21 ప్రకారం ప్రతి వ్యక్తి గౌరవప్రదమైన జీవితం గడపడానికి హక్కుదారుడని పేర్కొన్నారు. మత మార్పిడి జరిగినంత మాత్రాన చారిత్రకంగా వెనుకబడిన వర్గాల సామాజిక-ఆర్థిక పరిస్థితులు తక్షణమే మారవని, అందువల్ల వారి సంక్షేమం హక్కుల పరిరక్షణ కోసం సమగ్ర దృష్టితో విధానాలు రూపొందించాల్సిన అవసరం ఉందని సూచించారు. దళిత క్రైస్తవులను ఎస్సీలుగా గుర్తించే అంశాన్ని రాజ్యాంగ చట్టపరమైన పరిధిలో సమగ్రంగా పునఃపరిశీలించాల్సిన అవసరం ఉందని, లేకపోతే కుల ఆధారిత అసమానతల నిర్మూలన దిశగా మరింత ప్రభావవంతమైన చర్యలు చేపట్టాలని సమితి అభిప్రాయపడింది. అదేవిధంగా దేశవ్యాప్తంగా ఉన్న దళిత క్రైస్తవుల వాస్తవ పరిస్థితులను అంచనా వేయడానికి స్వతంత్ర, పారదర్శక సర్వే నిర్వహించడంతో పాటు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో వారి స్థితిగతులను లోతుగా అధ్యయనం చేయాలని న్యాయస్థానాలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. సామాన్యీకరణలకు లోనుకాకుండా, దళిత క్రైస్తవుల ఆర్థిక, సామాజిక పరిస్థితులపై ఆధారపూర్వక పరిశీలనల ఆధారంగా మాత్రమే నిర్ణయాలు తీసుకోవాలని ఆయన సూచించారు. దళితులు క్రైస్తవ మతంలోకి మారిన సందర్భంలో ఎస్సీ హోదా రద్దు అవుతుందన్న సుప్రీంకోర్టు తీర్పుపై బిషప్ డా. యిర్మీయా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. హైదరాబాద్ ప్రెస్ క్లబ్లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, న్యాయవ్యవస్థ, పార్లమెంట్ రాష్ట్రపతి సంస్థలు నిజమైన చిత్తశుద్ధితో వ్యవహరిస్తే మత మార్పిడి ఆధారంగా హోదాలు తొలగించడం కాకుండా, దేశంలో వేళ్లూనుకున్న కుల వ్యవస్థనే నిర్మూలించడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 1950లో జారీ చేసిన రాష్ట్రపతి ఉత్తర్వుల ఆధారంగానే సుప్రీంకోర్టు ఈ తీర్పు ఇచ్చిందని, అయితే ఆ ఉత్తర్వులే రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని ఆయన విమర్శించారు. అవి వివక్షపూరితంగా ఉండి, దళితుల హక్కులను హరించే విధంగా ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. కుల వ్యవస్థ వల్ల అత్యంత తీవ్రంగా నష్టపోయింది దళితులేనని, వారు అనేక దశాబ్దాలుగా సామాజికంగా హీన స్థితికి గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.మత మార్పిడి జరిగినప్పటికీ దళితులు ఎదుర్కొనే సామాజిక వివక్ష అంతరించిపోదని, అందువల్ల వారికి ఎస్సీ హోదా కొనసాగింపు అవసరమని ఆయన పునరుద్ఘాటించారు. దేశంలోని కుల వ్యవస్థలో బ్రాహ్మణేతర వర్గాలన్నీ వివిధ స్థాయిల్లో నష్టపోయినవారేనని ఆయన పేర్కొన్నారు. "ఈ వ్యవస్థలో సామాజిక సామరస్యం లోపించి, అసమానతలు బలంగా కొనసాగుతున్నాయి. సమానత్వాన్ని కోరుకునే వారు కుల నిర్మూలన దిశగా కృషి చేయాలి" అని ఆయన అన్నారు. కుల వ్యవస్థ నిర్మూలనపై రాజకీయ పార్టీలు తమ స్పష్టమైన అభిప్రాయాలను బహిరంగంగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. అంటరానితనం ఏ విధంగా పుట్టుకొచ్చిందో ప్రజలకు వివరించాలని సూచించారు. కుల వ్యవస్థ నిర్మూలన కోసం ఏ పార్టీ లేదా సంస్థ ముందుకు వచ్చినా, క్రైస్తవ హక్కుల రక్షణ సమితి సంపూర్ణ మద్దతు అందిస్తుందని ఆయన స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు తీర్పు సామాజిక న్యాయం స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని, దీనిపై పునరాలోచన చేయాల్సిన అవసరం ఉందని సమితి తేల్చిచెప్పింది. ఈ కార్యక్రమంలో క్రైస్తవ హక్కుల రక్షణ సమితి జాతీయ ఉపాధక్షులు సౌత్ఇండియాఇంచార్జ్ లాకావత్ పీటర్ నాయక్, నేషనల్ చీఫ్ అడ్వైసర్, రెవ. అశోక్ పాల్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రెవ. అశోక్ దేవచిత్తం, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రెవ పాల్ జాషువా, దళిత క్రైస్తవ చైర్మన్ అశోక్ గద్దాం, రాష్ట్ర మీడియా ఇంచార్జ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు డా. జోయెల్ చంద్ర ములుగు, తెలుగు రాష్ట్రాల ఆర్గనైజటింగ్ సెక్రటరీ కే. రవి, నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు ఇస్సాకు, వైస్ ప్రెసిడెంట్ కృపాసత్యం లు పాల్గొన్నారు.

## తెలంగాణలో మీ సేవ కేంద్రాల్లో ఛార్జీల పెంపు..

**నేటి నుంచి అమలు**


**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

తెలంగాణ రాష్ట్రంలో మీసేవ కేంద్రాల్లో అన్ని సేవల ధరలను పెంచారు. ఆయా సర్వీసులపై ధరలను 50 శాతం మేర పెంచారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం బుధవారం జీవో జారీ చేసింది. ఆదాయ, కుల, స్థానికత వంటి సర్టిఫికెట్ల జారీకి రుసుంను రూ.80కి పెంచారు. జనన ధృవీకరణ పత్రం రుసుం రూ.62 చేశారు. కేటగిరీ 'ఏ' మరియు కేటగిరీ 'బి' కింద వచ్చే దాదాపు అన్ని సేవలపై కూడా ధరలను పెంచింది. ఇప్పటి వరకు 'ఏ' కేటగిరీ కింద కనీస ఛార్జీ రూ.35 ఉండగా, దానిని రూ.35కు పెంచారు. ఇందులో అడంగల్, పహాణీ వంటి తక్షణ సేవలు ఉంటాయి. కేటగిరీ 'బీ' సర్వీసుల ఛార్జీని రూ.80కి పెంచారు. దరఖాస్తు చేసుకున్న తర్వాత ప్రాసెస్ అయ్యే కుల, ఆదాయ ధృవీకరణ వంటి సేవల ధరలు రూ.80కి పెరిగాయి. ఇవి నేటి నుంచి అమల్లోకి వచ్చాయి. మీ సేవ కేంద్రాల నిర్వహణ ఖర్చు పెరిగినందువల్ల ధరలను పెంచాలని నిర్వాహకులు కోరారు. ఈ విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం ధరల సవరణ చేపట్టింది. విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న తరుణంలో విద్యార్థులకు అవసరమైన కుల, ఆదాయ ధృవీకరణ పత్రాల ధరల పెంపు చోటుచేసుకుంది.

# వరంగల్ సమగ్ర అభివృద్ధిపై కుడా ఉన్నతస్థాయి సమీక్ష

**వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జయేశ్ రంజన్ సమీక్ష, కీలక ప్రాజెక్టుల పురోగతిపై చర్చ**






**హన్మకొండ, 01 ఏప్రిల్ 2026 (జై భీమ్ న్యూస్)**

వరంగల్ నగర సమగ్ర అభివృద్ధి దిశగా కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కుడా) చేపడుతున్న ప్రాజెక్టులపై ఈరోజు ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించబడింది. తెలంగాణ ప్రభుత్వ పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమీక్షను నిర్వహించారు. ఈ సమావేశంలో కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్, వైస్ ఛైర్మన్ ఛాహత్ బాజ్ పేయి, సీపీవో అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు సహా ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ, వరంగల్ నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కుడా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందని తెలిపారు. గతంలో ఉన్న 1971 మాస్టర్ ప్లాన్ స్థానంలో సరికొత్త కుడా మాస్టర్ ప్లాన్‌కు ఆమోదం పొందడం గొప్ప మైలురాయిగా పేర్కొన్నారు. గత ఏడాది పూర్తి చేసిన ప్రధాన ప్రాజెక్టుల వివరాలను ఆయన వెల్లడించారు. రూ.95 కోట్ల వ్యయంతో కాళోజీ కళాక్షేత్రం నిర్మాణం పూర్తిచేసి ప్రారంభించామని, ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధి పనులు విజయవంతంగా పూర్తి చేశామని తెలిపారు. అలాగే కాకతీయ మ్యూజికల్ గార్డెన్, అడ్వెంచర్ పార్కులు, భద్రకాళి ఆలయ మాడవీధులు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. ప్రస్తుతం కొనసాగుతున్న ప్రాజెక్టులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. రూ.125 కోట్లతో నిర్మిస్తున్న మోడరన్ బస్ స్టేషన్, ఇన్నర్ రింగ్ రోడ్డు పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. భద్రకాళి చెరువు వద్ద రూ.80 కోట్లతో చేపట్టనున్న కేబుల్ కార్, గ్లాస్ బ్రిడ్జి ప్రాజెక్టులపై కూడా సమీక్ష జరిగింది. భవిష్యత్ ప్రణాళికల్లో భాగంగా వరంగల్ చుట్టూ మిగిలిన 41 కిలోమీటర్ల ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామని తెలిపారు. నగరంలో కొత్త స్టేడియం, స్పోర్ట్స్ స్కూల్ స్థాపనతో పాటు రీజినల్ సైన్స్ సెంటర్ పునరుద్ధరణ పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ భారీ ప్రాజెక్టుల అమలుకు హడ్కో ద్వారా రూ.700 కోట్ల రుణం, అలాగే ప్రభుత్వం నుంచి రూ.1000 కోట్ల గ్రాంట్-ఇన్-ఎయిడ్ సాయం పొందేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. మొత్తంగా వరంగల్ నగరాన్ని ఆధునిక, ఆకర్షణీయ నగరంగా తీర్చిదిద్దడమే కుడా లక్ష్యమని సమావేశంలో స్పష్టం చేశారు.

# కామాంధుడి బారి నుంచి చిన్నారిని కాపాడిన హైదరాబాద్ పోలీసులు

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**



హైదరాబాద్‌లో అత్యంత దారుణమైన ఘటన వెలుగుచూసింది. ఐదేళ్ల చిన్నారిపై లైంగిక దాడికి పాల్పడుతున్న ఆమె కజిన్‌ను తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీజీసీఎస్‌బీ) అరెస్ట్ చేసింది. బాలికను రక్షించి, నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు టీజీసీఎస్‌బీ డైరెక్టర్ శిఖా గోయెల్ మంగళవారం తెలిపారు. చిన్నారులపై లైంగిక దోపిడీ, వేధింపులకు సంబంధించిన కేసులో 19 ఏళ్ల యువకుడిని అరెస్ట్ చేసినట్లు ఆమె ప్రకటించారు. టీజీసీఎస్‌బీ పరిధిలోని చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్‌కు (సీపీయూ) చెందిన టిప్‌లైన్ ద్వారా అందిన ఆధారాలను విశ్లేషించగా ఈ దారుణం వెలుగులోకి వచ్చింది. ఈ అఘాయిత్యం గురించి బాలిక తల్లిదండ్రులకు తెలిసి ఉండకపోవచ్చని కూడా అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. నిందితుడిని గోల్కొండ, ఛోటా బజార్ ప్రాంతానికి చెందిన మహమ్మద్ ఫహాద్ (19)గా గుర్తించారు. అతను డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. టిప్‌లైన్‌లో షేర్ అయిన వీడియోను క్షుణ్ణంగా పరిశీలించిన టీజీసీఎస్‌బీ అధికారులు నిందితుడిని గుర్తించారు. అతడిని ప్రశ్నించగా, తన నేరాన్ని అంగీకరించాడు. బాధితురాలి ఇంటికి తరచూ వెళ్లే ఫహాద్, ఆ చిన్నారిని ఇంటి టెర్రస్‌పైకి తీసుకెళ్లి ఈ దారుణానికి పాల్పడేవాడని విచారణలో తేలింది. నిందితుడు ఉపయోగించిన ఎలక్ట్రానిక్ పరికరాన్ని స్వాధీనం చేసుకుని, తదుపరి విచారణ కోసం డిజిటల్ ఫోరెన్సిక్ విశ్లేషణకు పంపించారు. ఈ ఘటనపై శిఖా గోయెల్ స్పందిస్తూ, "ఈ ఏడాది మైనర్ బాలికలను రక్షించడం ఇది రెండోసారి. రెండు ఘటనల్లోనూ నిందితులు బాధితులకు అత్యంత సన్నిహితులే కావడం బాధాకరం. ప్రస్తుత కేసులో, నిందితుడు స్వయంగా బాధితురాలి కజిన్ బ్రదర్. ఆ చిన్నారి అమాయకంగా అతడిని 'భయ్యా' అని పిలుస్తుంది," అని ఆవేదన వ్యక్తం చేశారు. నిందితుడిపై ఐటీ చట్టంలోని సెక్షన్ 67-బి, పోక్సో చట్టంలోని సెక్షన్లు 3, 4, 15 కింద కేసు నమోదు చేసి జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు. రక్షించిన చిన్నారికి అవసరమైన సహాయాన్ని అందిస్తున్నామని, ఆమె తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇస్తున్నామని డైరెక్టర్ తెలిపారు. పిల్లలపై లైంగిక నేరాల్లో చాలా వరకు నిందితులు కుటుంబానికి తెలిసిన వారే ఉంటున్నారని, కాబట్టి పిల్లల సంరక్షణ విషయంలో ఎవరిని నమ్మాలో తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని ఆమె సూచించారు. అధునాతన సాంకేతికతతో ఇలాంటి నేరాలను అరికట్టేందుకు టీజీసీఎస్‌బీ నిరంతరం పనిచేస్తోందని, చిన్నారులకు హాని చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem



## స్వర్ణ దేవాలయంలో ప్రియాంక చోప్రా.. గిన్నెలు కడుగుతూ సేవ!

స్టార్ హీరోయిన ప్రియాంక చోప్రా చాలా కాలం తర్వాత భారత్‌లో అడుగుపెట్టారు. ప్రస్తుతం ఆమె పర్యటనకు సంబంధించిన వార్తలు, ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తాజాగా అమృత్‌సర్‌లోని ప్రఖ్యాత స్వర్ణ దేవాలయాన్ని (గోల్డెన్ టెంపుల్) సందర్శించుకున్న ప్రియాంక, అక్కడ ఆధ్యాత్మిక సేవలో పాల్గొని అందరి దృష్టిని ఆకర్షించారు. గుడి ప్రాంగణంలో ఆమె స్వయంగా గిన్నెలు శుభ్రం చేస్తూ కనిపించారు. ఈ అరుదైన దృశ్యానికి సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింట చక్కర్లు కొడుతోంది. నిన్న మహావీర్ జయంతి సందర్భంగా ప్రియాంక స్వర్ణ దేవాలయాన్ని సందర్శించారు. గులాబీ రంగు దుస్తులు ధరించి, తలపై దుపట్టా కప్పుకుని ఆమె ఆలయంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం సిక్కు మతంలో ఎంతో పవిత్రంగా భావించే 'సేవ'లో పాల్గొన్నారు. ఆలయానికి వచ్చే భక్తుల కోసం ఉపయోగించే పాత్రలను ఆమె శ్రద్ధగా శుభ్రం చేశారు. ఎలాంటి హంగు ఆర్భాటం లేకుండా ఒక సామాన్య భక్తురాలిగా ఆమె సేవలో నిమగ్నమవడం పలువురి ప్రశంసలు అందుకుంటోంది. అయితే, ప్రియాంక భారత్ పర్యటన వెనుక అసలు కారణం ఏమిటనే దానిపై ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. ఆమె తన సినిమా షూటింగ్ కోసమే ఇక్కడికి వచ్చారని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కిస్తున్న 'వారణాసి' అనే చిత్రంలో ప్రియాంక నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమా షూటింగ్ కోసమే ఆమె పంజాబ్ ప్రాంతానికి వచ్చి ఉండొచ్చని భావిస్తున్నారు. ఈ భారీ యాక్షన్ చిత్రంలో సూపర్ స్టార్ మహేశ్ బాబు హీరోగా, మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. చాలా విరామం తర్వాత ప్రియాంక చోప్రా 'వారణాసి' చిత్రంతో భారతీయ సినీ పరిశ్రమలోకి పునరాగమనం చేస్తున్నారు. ఈ సినిమాలో ఆమె 'మందాకిని' అనే పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని 2027 ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.

## "ట్రైలర్ చూసి కొన్ని కొన్ని నమ్మేయాలి డూడ్"..

### శర్వా 'బైకర్'కు ప్రభాస్ ప్రమోషన్.. వీడియో ఇదిగో!



టాలీవుడ్ యంగ్ హీరో శర్వానంద్ నటిస్తున్న కొత్త చిత్రం 'బైకర్' ప్రమోషన్స్‌లో పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ పాలుపంచుకున్నారు. ఏప్రిల్ 3న విడుదల కానున్న ఈ సినిమాకు మద్దతుగా ప్రభాస్ తన నివాసంలో ఓ కొత్త బైక్‌పై రైడ్ చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. "ట్రైలర్ చూసి కొన్ని కొన్ని నమ్మేయాలి డూడ్.. లెట్స్ రేస్" అంటూ శర్వా అభిమానులను, ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. శర్వానంద్ తనకు అత్యంత ఆప్తుడని ప్రభాస్ ఈ సందర్భంగా తెలిపారు. "శర్వానంద్ మా ఇంటి హీరో. నిర్మాతలు ప్రమోద్, వంశీ నా ఫ్యామిలీ, నా ఫ్రెండ్స్" అని ఆయన పేర్కొన్నారు. సొంత నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ నిర్మించిన ఈ చిత్రానికి ప్రభాస్ స్వయంగా ప్రచారం కల్పించడం విశేషం. ఈ వీడియోను యూవీ క్రియేషన్స్ తమ సోషల్ మీడియా ఖాతాలో పంచుకుంది. "పండగలా దిగివచ్చాడు. ఈ మద్దతు మాకు ఎంతో విలువైంది" అంటూ ప్రభాస్‌కు కృతజ్ఞతలు తెలిపింది. తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో ఏప్రిల్ 3న 'బైకర్' చిత్రం విడుదల కానుందని వెల్లడించింది. ప్రభాస్ ప్రమోషన్‌తో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి.



# ముంబై బంగ్లాను లీజుకిచ్చిన సారా.. ఐదేళ్లకు రూ. 4 కోట్లకు పైగా డీల్

బాలీవుడ్ యువ నటి సారా అలీ ఖాన్ ముంబైలోని తన ఆస్తిని లీజుకు ఇచ్చి భారీ ఆదాయం పొందనున్న సెలబ్రిటీల జాబితాలో చేరారు. అంధేరీ వెస్ట్‌లోని తన బంగ్లాను ఐదేళ్ల కాలానికి గాను రూ. 4.14 కోట్లకు ఒక ప్రైవేట్ సంస్థకు లీజుకు ఇచ్చారు. ప్రోడిజీ మాంటిస్సోరి ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థ ఈ ప్రాంగణాన్ని పాఠశాల కార్యకలాపాల కోసం ఉపయోగించుకోనుంది. ప్రాపర్టీ రిజిస్ట్రేషన్ పత్రాల ప్రకారం, ఈ ఒప్పందం వివరాలు ఆసక్తికరంగా ఉన్నాయి. లీజు కాలం మే 1, 2026 నుంచి ప్రారంభమవుతుంది. మొదటి రెండేళ్ల పాటు నెలవారీ అద్దె రూ. 6.5 లక్షలుగా నిర్ణయించారు. మూడో ఏడాది నుంచి అద్దెపై 5 శాతం పెరుగుదల ఉంటుంది. దీని ప్రకారం, మూడో సంవత్సరంలో అద్దె రూ. 6.82 లక్షలకు, ఐదో సంవత్సరానికి రూ. 7.52 లక్షలకు చేరుకుంటుంది. ఈ ఒప్పందంలో భాగంగా అద్దెకు తీసుకున్న సంస్థ రూ. 20 లక్షల సెక్యూరిటీ డిపాజిట్‌ను చెల్లించింది. ముంబైలోని ఓల్డ్ లోఖండ్‌వాలా కాంప్లెక్స్‌లో ఉన్న ఈ బంగ్లా సుమారు 4,500 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది. ఈ ఒప్పందంలో 36 నెలల లాక్-ఇన్ పీరియడ్ కూడా ఉంది. ఇటీవలి కాలంలో బాలీవుడ్ ప్రముఖులు తమ కమర్షియల్ ప్రాపర్టీలను లీజుకు ఇవ్వడం లేదా కొనుగోలు చేయడం ఒక ట్రెండ్‌గా మారింది. కొన్ని రోజుల క్రితం మాధురీ దీక్షిత్, రాకేష్ రోషన్ కూడా తమ ఆస్తులను లీజుకు ఇవ్వగా, నటుడు బాబీ డియోల్ రూ. 15 కోట్లతో ఆఫీస్ స్పేస్‌ను కొనుగోలు చేసిన విషయం తెలిసిందే.